RNI Reg-No.APTEL/2005/19204

ESTD : 1996

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

సంపుటి :21 సంచిక 155 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి శుక్రవారం 5-6-2026 పేజీలు :8 వెల: 1-00

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు,జ్యేష్ఠ మాసం, తిథి॥ పంచమి రా॥9.23, శ్రవణం రా॥2.44, వర్జ్యం శే. ఉ॥7.02 వ,
దుర్ముహూర్తం ఉ॥ 8.03-8.55, శుభ సమయం ఉ॥ 7.30-9.00, రాహుకాలం ఉ॥10.30-12.00, సూర్యోదయం ఉ॥ 5.28, సూర్యాస్తమయం సా॥ 6.27 గం॥

## కేరళను తాకిన నైరుతి రుతుపవనం

మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక



**తిరువనంతపురం,జూన్4(ఆర్ఎన్ఏ):** ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ మిగతా 2లో..



# అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

- వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అమలు
- బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం
- భీమిలీ తదితర బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- క్వాంటమ్ వ్యాలీ భూములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు
- ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం
- కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు
- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంపు
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్నయాలు తీసుకున్న ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అవయవ మార్పిడి పక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపును ఆమోదించింది. రాష్ట్రంలో రిజర్వాయర్ల కేజ్ కల్చర్ మిగతా 2లో..

## దేశానికి యువతే ప్రాణం

యువతను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా: ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి



**అమరావతి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 2005 నుంచి ఇప్పటి వరకు తనను విశ్వసించి అండగా నిలిచిన యువతకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి కలిగిన యువతను, చైతన్యవంతమైన నాయకులను మిగతా 2లో..

## వాగుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

– రెండోరోజూ అమరావతిలో నారాయణ పర్యటన



**అమరావతి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వర్షాకాలం దృష్ట్యా రాజధాని అమరావతిలో వాగుల అభివృద్ధి పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. వాగుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ రెండోరోజు గురువారం రాజధాని అమరావతిలో పర్యటించారు. కొండవీటి వాగు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎన్-9,8, 7రోడ్లలో కొండవీటి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిల పనుల పురోగతిపై ఆరా తీశారు. బ్రిడ్జిల కింద కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం లేకుండా మట్టి తొలగించాలని అధికారు లను ఆదేశించారు. కొండవీటి వాగు వెడల్పు తక్కువగా ఉన్నచోట మరింత వెడల్పు చేయాలని సూచించారు. నీరుకొండలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను కూడా మంత్రి మిగతా 2లో..


## 2.5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చుతాం

– రష్యాలో కొనసాగిన లోకేశ్ పర్యటన



**అమరావతి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రష్యాలో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ఎస్పీఐఈఎఫ్ బిజినెస్ ఫోరం సనస్సులో ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. భారత్, రష్యాల మధ్య ఉన్న సుదీర్ఘ సాంకేతిక, ఆర్థిక అనుబంధాన్ని గుర్తుచేస్తూ, 2030 నాటికి 100 బిలియన్ల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని చేరుకోవడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను 2.5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ధ్యేయమని ప్రకటిస్తూ.. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను కేవలం పెట్టుబడిదారులుగా కాకుండా మిగతా 2లో..

## ఇలా ఎంపిక చేస్తే.. అర్హులైన అభ్యర్థులకు నష్టమే: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జూన్ 4 (ఆర్ఎన్ఏ):** ఉద్యోగాలకు నిర్దేశించిన విద్యార్హతల కన్నా ఎక్కువ క్వాలిఫికేషన్ ఉన్నవారిని అనుమతించడం.. అర్హులైన అభ్యర్థులకు నష్టం కలిగిస్తుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఓ బ్యాంకు అటెండెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు గతంలో జారీ చేసిన మిగతా 2లో..

## ఇండియా కూటమికి బీటలు

– ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె

– 8వతేదీ హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ, జూన్ 4 (ఆర్ఎన్ఏ):** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను మిగతా 2లో..

## ప్రతి ఒక్కరూ సైకిల్‌ను వినియోగించాలి

– ప్రజలకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి



**అమరావతి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక మిగతా 2లో..

## 2013లోనే సునామీ వచ్చింది


– రాహుల్ గాంధీకి భాజపా కౌంటర్



**న్యూఢిల్లీ, జూన్ 4 (ఆర్ఎన్ఏ):** దేశంలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని, కీలక వ్యవస్థల్లో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మున్ముందు వారు ప్రజా వ్యతిరేకతను అణచి వేయటానికి ఎమర్జెన్సీని విధించినా విధించొచ్చని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై భాజపా నుంచి తీవ్ర స్పందన వచ్చింది. ప్రజలను భయపెట్టి బతకొద్దని రాహుల్‌కు చురకలు వేసింది. ఆర్థిక సునామీ 2013లోనే వచ్చిందని, ఇప్పుడు కాదంటూ కమలం పార్టీ నేత అమిత్ మాలవీయ సుదీర్ఘ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ వినాశనాన్ని సృష్టిస్తే.. భాజపా దృఢంగా ముందుకెళ్తోందన్నారు. "రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు భిన్నంగా వాస్తవ పరిస్థితి ఉంది. ఆర్థిక వ్యవస్థ బయటి నుంచి షాక్ ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ నిస్సహాయంగా లేదు. ఈ దశాబ్ద కాలంలో ఆ షాక్‌లను తట్టుకొనే వ్యవస్థలను నిర్మించాం. విద్యుత్ వినియోగం, వాహనాల విక్రయాలు పెరుగుతున్నాయి, ఈవే బిల్ జనరేషన్‌లో పెరుగుదల ఉంది. ద్రవ్యోల్బణం మిగతా 2లో..

## పంజాబ్‌లో సెక్యూరిటీ అలర్ట్

– ఐదు దేవాలయాలకు బాంబు బెదిరింపులు



**చండీగఢ్, జూన్ 4 (ఆర్ఎన్ఏ):** పంజాబ్‌లోని ఐదు ప్రముఖ దేవాలయాలకు గురువారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. కొన్ని ప్రభుత్వ సంస్థల్లో కూడా పేలుళ్లు జరుపుతామని ఆ ఈమెయిల్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాంతో అప్రమత్తమైన వారు ఆ ఆలయాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరో రెండు రోజుల్లో ఆపరేషన్ బ్లూ స్టార్‌కు 42 ఏళ్లు పూర్తికానున్న నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అమృత్‌సర్‌లోని దుర్గియానా ఆలయం, పఠాన్‌కోట్‌లోని ముక్తేశ్వర్ ధామ్ ఆలయం, జలంధర్‌లోని దేవీ తలాబ్ మందిర్, భటిండాలోని మైసర్ ఖానా ఆలయం, పటియాలాలోని మాతాకాళీ ఆలయానికి ఈ బెదిరింపులు వచ్చాయి. ఆపరేషన్ బ్లూస్టార్ కు 42 ఏళ్ల కావొస్తుండటంతో మిగతా 2లో..

మానవజీవిత పరమావధి సుఖం కాదు, జ్ఞానం. మహోన్నత సత్యాలను, అల్ప విషయాలతో పోల్చకూడదు. అనుభవమే జ్ఞానానికి మూలాధారం.

## నేటి మనదేశం సంపాదకీయం

# తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం !

తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడికక్కడ భూములు దోచుకున్నారు. అప్పులు చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్ధరించామని చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్ధరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళ్లు, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పుల పాలయ్యిందా అంటే..అప్పుల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మా అయ్య జాగిరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నారంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్లు దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యథేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెంటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారసులమని చెప్పుకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంలో పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళ్తోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటినుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పుపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి. రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పుడు లేని రోషం ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పుకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడటం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివసిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయాలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పుపట్టాల్సిన పనిలేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇక్కడే సెటిల్మెంట్‌తో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.

# మొదటి పేజీ తరువాయి

## అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం



పాలసీ–2025 ముసాయిదాకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ–2026కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖ భూమిపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 30 ఏళ్ల లీజు ఇవ్వడానికి అనుమతి ఇస్తూ కేబినెట్ నిర్ణయిం తీసుకుంది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు టెండర్లకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీపీఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్లలో ఎంపికై.. వివిధ కారణాలతో సీపీఎస్ అమలు తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పింఛను వ్యవస్థ అమలు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలకు కేబినెట్ ఆమోదించింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ ను జులై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

## కేరళను తాకిన నైరుతి రుతుపవనం

తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందుల య్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్–సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

## వాగుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధానిలో ట్రంక్ రోడ్లు, బ్రిడ్జిలు, వాగుల అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని మంత్రి చెప్పారు. ట్రంక్ రోడ్లపై 43,ఎల్ పి ఎస్ (ల్యాండ్ పూలింగ్)జోన్లలో 32 బ్రిడ్జిలను నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. వర్షాకాలంలో కొండవీటివాగు ప్రవాహానికి ఇబ్బంది లేకుండా మట్టి తొలగింపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. శాఖమూరు, పెనుమాక, నీరుకొండ రిజర్వాయర్లలో సగం పని పూర్తయిందని చెప్పారు. కొండవీటివాగు 23.7 కిలోమీటర్లు, పాలవాగు 16.7 కిలోమీటర్లు, గ్రేవిటీ కాలువ 7.84 కిలోమీటర్లు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. నీరుకొండ రిజర్వాయర్ 440 ఎకరాలలో నిర్మాణం జరుగుతోందని అన్నారు. వైసిపి నాయకులు రైతుల ను రెచ్చగొడుతున్నారని, విభేదాలు సృష్టించి రాజధానిని విధ్వంసం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. అమరావతిపై వైసిపి కమిటీలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల భూములను వెనక్కి ఇచ్చేస్తామని వైసిపి నాయకులు చెబుతున్నారని, భవనాలు, రోడ్లు, పైపు లైన్లు ల నిర్మాణం పూర్తయ్యాక సిఎంగా పనిచేసిన వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. రాజధాని పర్యటనలో మంత్రి వెంట అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్ పర్సన్ డి లక్ష్మి పార్థసారథి, సి ఆర్ డి ఎ,ఎడిసి చీఫ్ ఇంజినీర్లు ఇతర అధికారులు ఉన్నారు.

## 2.5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చుతాం



రాష్ట్ర అభివృద్ధిలో సమాన భాగస్వాములుగా ఆహ్వానించారు. ఈ సదస్సులో భాగంగా రష్యాకు చెందిన ప్రముఖ ఉక్కు దిగ్గజం 'నోవోస్టల్–ఎం సంస్థ చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారతదేశంలో అత్యాధునిక ఈఏఎఫ్ (ఇంఈ) గ్రీన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలని, అదేవిధంగా ఏపీలోని ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక హబ్ 'శ్రీసిటీ'లో రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ 'సిస్టమా' ప్రెసిడెంట్ తాగిర్ సిట్దేకోవ్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. రాష్ట్రంలో సరికొత్త రవాణా, సాంకేతిక ప్రాజెక్టులపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్గత జలరవాణా మార్గాలలో పర్యావరణ అనుకూల 'ఎలక్ట్రిక్ రివర్ మెట్రో' పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాలని కోరారు. దీంతో పాటు భవిష్యత్ సాంకేతికతలకు కేంద్రంగా నిలుస్తున్న ఏపీ 'క్వాంటమ్ వ్యాలీ ఫ్రేమ్ వర్క్' ప్రాజెక్టులో సిస్టమా సంస్థను భాగస్వామి కావాల్సిందిగా మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. లోకేశ్‌తో లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

## ఇండియా కూటమికి బీటలు

గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం–ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే – కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

## ఇలా ఎంపిక చేస్తే.. అర్హులైన అభ్యర్థులకు నష్టమే: సుప్రీం కోర్టు

ఉత్తర్వును రద్దు చేస్తూ.. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ ఉద్యోగి తాను గ్రాడ్యుయేట్ అనే విషయాన్ని దాచిపెట్టి.. ప్రత్యేకించి 10వ తరగతి వరకు అర్హత ఉన్న అభ్యర్థులకు కేటాయించిన ఉద్యోగంలో చేరారనే విషయాన్ని హైకోర్టు విస్మరించిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ ఉద్యోగిని తొలగిస్తూ బ్యాంకు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. నిర్దేశించిన విద్యార్హతలకు అనుగుణంగానే అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు దక్కాలని తెలిపింది."ఉద్యోగ అవకాశాలకు సంబంధించి విద్యార్హతలకు నిర్దిష్ట పరిమితి పెట్టడం వెనుక సహేతుక, న్యాయమైన కారణాలు ఉన్నాయి. ఆయా పరిస్థితుల కారణంగా ఉన్నత విద్య చదవలేని వ్యక్తులకు ఉపాధి కల్పించడం కోసం ఇలా చేశారు. అటువంటి వ్యక్తుల కోసం ప్రభుత్వం కొన్ని కేటగిరీల పోస్టులను రిజర్వ్ చేయడం సమర్థనీయమే. తద్వారా వారు.. ఎక్కువ విద్యార్హత ఉన్నవారితో పోటీ పడాల్సిన అవసరం ఉండదు. ఇటువంటి విధానాన్ని న్యాయస్థానాలు గతంలోనూ సమర్థించాయి" అని పేర్కొంది.

## 2013లోనే సునామీ వచ్చింది

అదుపులో ఉంది. ఆహారం, విదేశీ మారకద్రవ్య నిల్వలు సరిపడా ఉన్నాయి. భారత్ దృఢంగా ముందుకు వెళ్తోందనడానికి ఇవన్నీ సంకేతాలు. 2011 నుంచి 2013 మధ్యలో రూపాయి 36 శాతం కుంగింది. విదేశీ మారక నిల్వలు 294 బిలియన్ డాలర్ల నుంచి 256 బిలియన్ డాలర్లు పడిపోయాయి" "ద్రవ్యోల్బణం సంగతి సరేసరి. ఆర్థిక సునామీ అప్పుడే వచ్చింది. కాంగ్రెస్ దేశాన్ని బలహీనపరిచింది. కొవిడ్, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ముడిచమురు ధరలు, సరఫరా అంతరాయలు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వంటి షాక్‌లు తగిలినా తట్టుకొనేలా దేశాన్ని మోదీ ప్రభుత్వం బలోపేతం చేసింది.

## దేశానికి యువతే ప్రాణం

తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పవన్ ప్రతిజ్ఞ చేశారు. నూతన భారత్.. జెన్‌జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. జెన్‌జెడ్ తరం.. బుజ్జగింపు రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలు, కుల రాజకీయాలు, విభజన రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలతో విసిగిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ తరం.. జవాబుదారీతనం గల రాజకీయాలను తీసుకురాగల నాయకుల కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేగానీ, ప్రపంచ వేదికలపై భారత్‌ను బలహీనపరిచే నాయకుల కోసం కాదన్నారు. బలమైన, పటిష్ఠమైన భారత్‌ను నిర్మించగల నాయకుల కోసం జెన్‌జెడ్ యువత ఎదురుచూస్తోందని ఎక్స్ ఖాతాలో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## ప్రతి ఒక్కరూ సైకిల్‌ను వినియోగించాలి

కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్‌పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. 'రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ –సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పంజాబ్‌లో సెక్యూరిటీ అలర్ట్

ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు.. ఈ బెదిరింపు మెయిల్‌తో మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే దేవీ తలాబ్ ఆలయం వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని వెల్లడించారు. ప్రజలను భయపెట్టే ఉద్దేశంతో చేసిన నకిలీ బెదిరింపులుగా కనిపిస్తున్నప్పటికీ.. ఎలాంటి రిస్క్ తీసుకోబోమన్నారు. 1984 జూన్‌లో ఆపరేషన్ బ్లూ స్టార్ కొనసాగింది. ప్రార్థనాలయంలో దాక్కున్న తీవ్రవాదులను పట్టుకునేందుకు భారత సైన్యం సైనిక చర్య చేపట్టింది. మేజర్ జనరల్ బ్రార్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ 'ఆపరేషన్ బ్లూ స్టార్'.. భారత సైన్యం చేపట్టిన అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన ఆ సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. వేర్పాటువాద నేత భింద్రన్ వాలేతో పాటు ఇతర వేర్పాటువాద నేతలూ హతమయ్యారు


VASTU HOUSING FINANCE

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రీ (వెస్ట్), ముంబై – 400015, మహారాష్ట్ర.
సీఐఎన్ నం.: U65922MH2005PLC272501

**స్థిరాస్తుల విక్రయ ప్రకటన**

భద్రపరచిన ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం, అలాగే భద్రతా హక్కుల అమలు చట్టం, 2002 (SARFAESI ACT, 2002) ప్రకారం మరియు భద్రతా హక్కుల (అమలు) నియమాల్లు, 2002 లోని రూల్ 8(6) అనుకరణకు అనుసరించి ఈ ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడుచున్నది. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీత / తాకట్టు దారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా, క్రింద వివరించబడిన స్థిరాస్తులను భద్రపరచిన అప్పుదాత అయిన వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కు తాకట్టు పెట్టబడినవి. వీటి పై సంకేతాత్మక స్వాధీనం (SYMBOLIC POSSESSION) ను వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వీకరించినారు (ఇకపై "వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్"గా సూచించబడును). పై భద్రపరచిన ఆస్తులు "ఎక్కడ ఉన్నట్లయితే అక్కడే", "ఏ స్థితిలో ఉన్నాయో ఆ స్థితిలోనే", మరియు "ఏమైతే ఉందో అదే విధంగా" అనే నిబంధనల ఆధారంగా ఈ-వేలం ద్వారా విక్రయించబడును. ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రజలు ఈవేలం ప్రక్రియను HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET వెబ్‌సైట్ ద్వారా నిర్వహించబడును.

| క్రమ సంఖ్య | ఖాతా నంబర్ మరియు ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత, తాకట్టు దారుల పేర్లు | 13 (2) సెక్షను క్రింద డిమాండు నోటీసు ఇచ్చిన తేదీ, బాకీ డబ్బు మరియు సంకేతాత్మక తేదీ స్వాధనం చేసుకున్న తేదీ | ఆస్తి/ఆస్తుల వివరాలు | రిజర్వ్ ధర భద్రతా డిపాజిట్ (రూ.) | ఇ-వేలం తేదీ మరియు సమయం, EMD సమర్పణ చివరి తేదీ, తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | LP0000000080434 నాగళ్ల పద్మ (రుణగ్రహీత), నాగళ్ల వెంకటేశ్వర్లు (కో రుణగ్రహీత), నాగళ్ల రాజేష్ (సహ రుణగ్రహీత) | డిమాండ్ నోటీసు తేదీ 19/06/2023 & మొత్తం రూ. 961606/- 12/06/2023 నాటికి + వడ్డీ ఖర్చులు మొదలైనవి. & 06/12/2024 | ఎస్ నెం.174, గ్రద్దగుంట జి.పి. గ్రద్దగుంట కొత్తూర్న్ విలేజ్ వార్డ్ నం.07, అసిస్ట్ నం. 173, అల్లూరు మండలం, నెల్లూరు, SPSPR నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 524315. | రూ.900000/- రూ. 90000/- | 23/06/2026 సమయాలు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, 22/06/2026 సాయంత్రం 5:00 వరకు, 12/06/2026 |

1. ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET వెబ్‌సైట్‌ను సందర్శించవలెను . వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు M/S ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (వేలం)ని సంప్రదించవచ్చు; చిరునామా: ప్రధాన కార్యాలయం: B-705, వాల్ స్ట్రీట్ II, ఒరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ దగ్గరకాలేజ్, ఎల్లిస్ బ్రిడ్జి, అహ్మదాబాద్ - 380 006 గుజరాత్ (భారతదేశం). సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ రామ్ శర్మ కాంటాక్ట్ నంబర్: 8000023297/9265562818/9265562821/079-68136842/6869. ఈమెయిల్ ఐడి: RAMPRASAD@AUCTIONTIGER.NET, SUPPORT@AUCTIONTIGER.NET
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఇ-వేలంలో పాల్గొనడానికి HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి: రాజు రెడ్డి నీలపల్లి కాంటాక్ట్ నెం. 9949600034

**ఇది భద్రతా ఆసక్తి (అమలు) నియమాలు, 2002 యొక్క నియమం 8(6) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు కూడా.**

తేదీ : 05.06.2026
స్థలం: నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్



VASTU HOUSING FINANCE

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రీ (వెస్ట్), ముంబై – 400015, మహారాష్ట్ర.
సీఐఎన్ నం.: U65922MH2005PLC272501

**స్థిరాస్తుల విక్రయ ప్రకటన**

భద్రపరచిన ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం, అలాగే భద్రతా హక్కుల అమలు చట్టం, 2002 (SARFAESI ACT, 2002) ప్రకారం మరియు భద్రతా హక్కుల (అమలు) నియమాల్లు, 2002 లోని రూల్ 8(6) అనుకరణకు అనుసరించి ఈ ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడుచున్నది. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీత / తాకట్టు దారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా, క్రింద వివరించబడిన స్థిరాస్తులను భద్రపరచిన అప్పుదాత అయిన వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కు తాకట్టు పెట్టబడినవి. వీటి పై సంకేతాత్మక స్వాధీనం ను వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వీకరించినారు (ఇకపై "వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్"గా సూచించబడును). పై భద్రపరచిన ఆస్తులు "ఎక్కడ ఉన్నట్లయితే అక్కడే", "ఏ స్థితిలో ఉన్నాయో ఆ స్థితిలోనే", మరియు "ఏమైతే ఉందో అదే విధంగా" అనే నిబంధనల ఆధారంగా ఈ-వేలం ద్వారా విక్రయించబడును. ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రజలు ఈవేలం ప్రక్రియను HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET వెబ్‌సైట్ ద్వారా నిర్వహించబడును.

| క్రమ సంఖ్య | ఖాతా నంబర్ మరియు ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత, తాకట్టు దారుల పేర్లు | 13 (2) సెక్షను క్రింద డిమాండు నోటీసు ఇచ్చిన తేదీ, బాకీ డబ్బు మరియు సంకేతాత్మక తేదీ స్వాధనం చేసుకున్న తేదీ | ఆస్తి/ఆస్తుల వివరాలు | రిజర్వ్ ధర భద్రతా డిపాజిట్ (రూ.) | ఇ-వేలం తేదీ మరియు సమయం, EMD సమర్పణ చివరి తేదీ, తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | LP0000000180857 బళ్లారి సురేష్ (రుణగ్రహీత), బి పుష్పలత (సహ-రుణగ్రహీత), బి రత్నమ్మ (సహ-రుణగ్రహీత) | డిమాండ్ నోటీసు తేదీ 04/నవంబర్/25 & మొత్తం 03/నవంబర్/25 నాటికి రూ.2575437/- + వడ్డీ ఖర్చులు మొదలైనవి & 06/మార్చి/2026 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరుపతి జిల్లా, తిరుపతి ఉపజిల్లా, తిరుపతి అర్బన్ మండలం, నం. 29 తిరుపతి గ్రామ ఖాతా, సర్వే నెం. 43/2A లోని, తిరుపతి మున్సిపల్ వార్డు నెం. 19, రేణిగుంట రోడ్, కాకతీయ నగర్ నివాస ప్రాంతంలో ఉన్న స్థలంలో నిర్మించబడిన ఆర్‌సీసీ భవనం, డోర్ నెం. 19-3-12/E10. ఆ స్థలపు కొలతలు: తూర్పు - పడమర: 26 అడుగులు లేదా 7.930 మీటర్లు , ఉత్తర - దక్షిణ: 24 అడుగులు లేదా 7.320 మీటర్లు మొత్తం స్థల విస్తీర్ణం 624 చదరపు అడుగులు లేదా 69.33 చదరపు గజాలు. | రూ. 3767165/- రూ.376716.5/- | 07/07/2026 సమయాలు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, 06/07/2026 సాయంత్రం 5:00 వరకు., 24/06/2026 |
| 2 | LP0000000100156 గీతాల భాస్కర్ రెడ్డి (రుణగ్రహీత), గీతాల అన్నపురాణ (సహ-రుణగ్రహీత), | డిమాండ్ నోటీసు తేదీ 17/నవంబర్/25 & మొత్తం 12/నవంబర్/25 నాటికి రూ.1559345/- + వడ్డీ ఖర్చులు మొదలైనవి & 24/ఫిబ్రవరి/2026 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆత్మకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, ఆత్మకూరు మున్సిపాలిటీ, పాత డోర్ నెం. 12-14, వార్డు నెం. 9 (కొత్త వార్డు నెం. 12), నాగేంద్రపురం / సంద్దురేవు కాలువ ప్రాంతంలో ఉన్న మున్సిపల్ డోర్ నెం. 3/4/5/78, సర్వే నెం. 1031లోని ఆస్తి. అందులో 14½ అంకణాలు లేదా 116 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం ఉన్నది. ఈ ఆస్తి ఆంధ్రప్రదేశ్ – 524344 పరిధిలో ఉన్నది. | రూ.2453760/- రూ. 245376/- | 07/07/2026 సమయాలు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, 06/07/2026 సాయంత్రం 5:00 వరకు., 24/06/2026 |
| 3 | LP0000000194749 నాగిరెడ్డి నిరంజన్ రెడ్డి (రుణగ్రహీత), నాగిరెడ్డి శారదమ్మ (సహ-రుణగ్రహీత) | డిమాండ్ నోటీసు తేదీ 17/నవంబర్/25 & మొత్తం 12/నవంబర్/25 నాటికి రూ.913292/- + వడ్డీ ఖర్చు మొదలైనవి & 13/మార్చి/2026 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, మినగల్లు గ్రామం, మినగల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని డోర్ నెం. 4-15-1 గల ఆస్తి.సర్వే నివేదిక ప్రకారం సర్వే నెం. 21లో ఉన్న ఈ ఇంటి స్థలం 200 చదరపు గజాల విస్తీర్ణం కలిగి ఉంది. పేర్కొన్న హద్దుల మధ్య ఉన్న 200 చదరపు గజాల ఇంటి స్థలంలో, 350 చదరపు అడుగుల ఆర్.సి.సి. (RCC) గృహం నిర్మించబడి ఉంది. ఈ ఆస్తికి సంబంధించిన అన్ని సాధారణ ఈజ్ మెంట్ హక్కులు సహా, ఈ సెటిల్‌మెంట్ డీడ్ ద్వారా ఈ రోజు నుండి మీకు బదిలీ చేయబడినవి. | రూ.1228000/- రూ. 122800/- | 07/07/2026 సమయాలు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, 06/07/2026 సాయంత్రం 5:00 వరకు., 24/06/2026 |

1. ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET వెబ్‌సైట్‌ను సందర్శించవలెను . వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు M/S ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (వేలం)ని సంప్రదించవచ్చు; చిరునామా: ప్రధాన కార్యాలయం: B-705, వాల్ స్ట్రీట్ II, ఒరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ దగ్గరకాలేజ్, ఎల్లిస్ బ్రిడ్జి, అహ్మదాబాద్ - 380 006 గుజరాత్ (భారతదేశం). సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ రామ్ శర్మ కాంటాక్ట్ నంబర్: 8000023297/9265562818/9265562821/079-68136842/6869. ఈమెయిల్ ఐడి: RAMPRASAD@AUCTIONTIGER.NET, SUPPORT@AUCTIONTIGER.NET
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఇ-వేలంలో పాల్గొనడానికి HTTPS://SARFAESI.AUCTIONTIGER.NET ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి: రాజు రెడ్డి నీలపల్లి కాంటాక్ట్ నెం. 9949600034/9000923339

**ఇది భద్రతా ఆసక్తి (అమలు) నియమాలు, 2002 యొక్క నియమం 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు కూడా.**

తేదీ : : 05.06.2026
స్థలం: తిరుపతి, నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

## నందిగామ బస్టాండ్‌లో కూలిన భారీ వృక్షం..



**నందిగామ జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ పట్టణంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా నేలకూలింది. రద్దీగా ఉండే ప్రాంతంలో చెట్టు కూలిపోవడంతో ప్రయాణికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే ఘటన సమయంలో చెట్టు సమీపంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. భారీ వృక్షం రహదారిపై పడటంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న మున్సిపల్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని చెట్టును తొలగించి ప్రాంతాన్ని శుభ్రం చేశారు. దీంతో పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి చేరుకుంది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని పాత, భారీ వృక్షాలను గుర్తించి వాటి స్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదకరంగా మారిన చెట్లను ముందస్తుగా తొలగించడం లేదా కొమ్మలను కత్తిరించడం ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చని అభిప్రాయపడుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అధికారులు ఆ లక్ష్యంగా చర్యలు తీసుకోవాలి



**ఏలూరు జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఏలూరు జిల్లాలో లక్ష్యంగా నిర్ణయించిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వ్యవసాయ, అనుబంధ రంగాలు, జలధార, సూర్యఘర్ యోజన, తదితర కార్యక్రమాల అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఎంతో అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

## భారతీయ సంస్కృతి విధానంలో విద్య బోధన.. వైస్ చాన్సలర్




**భీమవరం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే విద్యాబోధన అందించడమే కంచి యూనివర్శిటీ ముఖ్య ఉద్దేశ్యమని వైస్ చాన్సలర్ గొల్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం భీమవరంలో విలేకరులతో మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా మెరిట్ స్కాలర్ షిప్ అందిస్తున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల నుంచి 30 వేల మంది విద్యార్థులు కంచి యూనివర్శిటీలో చదువుకుంటున్నారని, ఇంజనీరింగ్, లా, అలైడ్ హెల్త్ సైన్స్, ఎంబీఏ, ఎంసిఎ, ఆయుర్వేదం కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు.

## జూన్ 9న కడప కలెక్టరేట్ వద్ద ధర్నా




**కడపజూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై భారం మోపుతోందని ఆర్ఎస్‌పి రాష్ట్ర కన్వీనర్ కె. సుబ్బరాయుడు తెలిపారు. దీనిని నిరసిస్తూ జూన్ 9న కడప కలెక్టరేట్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్లు ఆయన గురువారం కడపలోని తమ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేస్తూ వెల్లడించారు. ముడిచమురు ధరలు తగ్గినా ఆయిల్ కంపెనీలకు లబ్ది చేకూర్చేలా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజలంతా ఈ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పాతూరులో కోలాహలంగా కోలాటం

**తాడేపల్లిగూడెం(ప.గో)జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** తాడేపల్లిగూడెం పాతూరు కనకదుర్గమ్మ ఆలయం వద్ద హరే శ్రీనివాస భజన బృందం ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు కోలాట భజన నేర్పిస్తూ హైందవ సంప్రదాయాన్ని, భక్తి భావాన్ని అందిస్తున్నారు. ఈ బృందాన్ని స్థానిక నాయకులు, ఆలయ చైర్మన్లు, బిజెపి నాయకులు, మాజీ సర్పంచ్, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ సందర్భంగా ప్రముఖులను భజన బృందం సత్కరించింది.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పున:ప్రతిష్ఠాపనకు రెండేళ్లు

### మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఏపీని అగ్రపథంలో నిలిపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పైశాచిక పాలనకు పాతరేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుని రెండేళ్లైన సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కులం, మతం, ప్రాంతం పేరుతో గత ఐదేళ్లు రాష్ట్రంలో చేయని అరాచకం లేదన్నారు .గత ఐదేళ్లు ప్రతి వర్గానికి గొడ్డలి వేటు వేశారు. ఏటా జాబ్ క్యాలెండర్ పేరుతో యువతకు దగా చేశాడు. సంక్షేమ పథకాల మాటున పేదలను మోసం చేశారన్నారు మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది ప్రాణాలు తీశారన్నారు.అమరావతే రాజధాని అని ఎన్నికలకు ముందు చెప్పి అధికారంలోకి వచ్చాక అమరావతిని నాశనం చేయాలని ప్రయత్నించారన్నారు. అరాచకాల ను ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపైనా గొడ్డలివేటు వేశారన్నారు. రాష్ట్రానికి వెన్నెముకగా నిలిచే బడుగు బలహీన వర్గాల గొంతులు నొక్కారు. తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య, అమర్నాథ్ గౌడ్ లాంటి వందలాది మంది బీసీలను కిరాతకంగా హత్యలు చేశారు. బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేసి దగా చేశారు. పెట్టుబడిదారుల్ని బెదిరించి తరిమేశారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయేలా చేశారు. ఏపీలో అడుగు పెట్టాలంటేనే పెట్టుబడిదారులు భయపడే పరిస్థితి కల్పించారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రజలంతా ఏకమై కూటమిని గెలిపించుకున్నారన్నారు. ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడి ప్రజాప్రభుత్వాన్ని స్థాపనకు పునాది వేశారు. సుమారు 94 శాతం సీట్లలో కూటమి అభ్యర్థుల్ని గెలిపించారు. ప్రజల అభీష్టం మేరకు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలిపే లక్ష్యంతో పని చేస్తున్నాం. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల్ని త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తున్నాం. గూగుల్ డేటా సెంటర్, అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రాయల్ ఎన్ ఫీల్డ్, ఫైటర్ జెట్ తయారీ లాంటి ప్రఖ్యాత పెట్టుబడుల్ని ఏపీకి తీసుకొచ్చాం. గత రెండేళ్లలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఏకంగా 25శాతం పెట్టుబడులు ఏపీకి తీసుకొచ్చాం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నామన్నారు. గత ఐదేళ్ల అరాచకం, విధ్వంసం నుండి రాష్ట్రాన్ని కాపాడుకుని ప్రగతి పథం వైపు నడిపిస్తున్నందుకు గర్వంగా ఉంది. ప్రజలు కోరుకున్న ప్రశాంతమైన పాలన అందించడంతో పాటుగా, రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చే అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. విజన్ 2047 మేరకు దేశంలోనే ఏపీని అగ్రపథంలో నిలిపి.. ప్రజలు కోరుకున్న పాలన అందించి తీరుతామని హామీ ఇస్తున్నామన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు.. కూటమి వైఫల్యాలపై వైఎస్సార్సీపీ నిరసన

### మచిలీపట్నంలో హామీల పత్రాల దహనం.. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక




**మచిలీపట్నం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో మచిలీపట్నంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మచిలీపట్నం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త పేర్ని కిట్టు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల పత్రాలను తగులబెట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అసత్య ప్రచారం, బూటకపు వాగ్దానాలతో ప్రజలను నమ్మించి అధికారాన్ని చేజిక్కించుకున్న కూటమి నేతలు ఇప్పుడు ప్రజల ఆశలను అడియాసలు చేశారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వ పాలన అబద్ధాలు, మోసాలనే రెండు స్తంభాలపై కొనసాగుతోందని పేర్కొన్న ఆయన, ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో చాలా వరకు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, పేదల కోసం ప్రకటించిన పథకాలు కేవలం ఎన్నికల హామీలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. అయినప్పటికీ ప్రభుత్వం "సూపర్ సిక్స్ సూపర్ హిట్" అంటూ ప్రచారం చేసుకోవడం ప్రజలను మరింతగా మోసం చేయడమేనని అన్నారు. మెగా డీఎస్సీ నియామకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయలేక పోయిందని ఆరోపించారు. అర్హత, ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వకుండా కూటమికి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు జరిగాయని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వంటి అంశాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్ని కిట్టు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కూటమి ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు సమాధానం చెబుతారని అన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నాయకులు వెల్లడించారు.

# యోగాంధ్ర - 2026 నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### జూన్ 7 నుండి 20 వరకు ప్రతిరోజూ యోగా సాధన

### జూన్ 21న 3000 మందితో మెగా యోగా కార్యక్రమం



**విజయనగరం,జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణను జిల్లాలో విజయవంతంగా చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**ప్రతిరోజూ యోగా సాధన**

జూన్ 7 నుండి 20 వరకు ప్రతి రోజు ఉదయం 6.45 గంటల నుండి 7.30 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. యోగాను ప్రజల దైనందిన జీవితంలో భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**ప్రత్యేక యోగా కార్యక్రమాలు**

జూన్ 14న విజయనగరం సమీపంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతంలో కనీసం 500 మంది ఎన్ఆర్ఈజీఎస్ వేతనదారులతో "థిమేటిక్ యోగా" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రదేశాల యోగాలో భాగంగా జూన్ 18న రామనారాయణంలో 500 మందితో, జూన్ 20న చింతపల్లి బీచ్ వద్ద 500 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న భారీ స్థాయిలో 3000 మందితో మెగా యోగా కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**యోగ పోటీలు నిర్వహణ**

యోగపై ఆసక్తి పెంపొందించేందుకు పోటీలను నాలుగు స్థాయిల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**జూన్ 9 న గ్రామ స్థాయి పోటీలు**

జూన్ 10 న మండల స్థాయి పోటీలు

జూన్ 14 న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు జూన్ 18 న రాష్ట్ర స్థాయి పోటీలులో పాల్గొంటారని తెలిపారు.

యోగ గురువులు, ట్రైనర్లు, ట్రైనీల మ్యాపింగ్ ప్రతి సచివాలయానికి 10 మంది ట్రైనీలను మ్యాపింగ్ చేసి యోగా శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. యోగ గురువులు, మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్లు సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. యాప్‌లో నమోదు యోగ కు సంబందించిన అన్ని వివరాలు ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని, ప్రి ఈవెంట్ కార్యక్రమాల నమోదు, పాల్గొనే వారి వివరాల అప్లోడ్, పోస్ట్ ఈవెంట్ ఫోటోలు మరియు సమాచారం సకాలంలో అప్లోడ్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడేలా పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, యోగా కన్వీనర్ మరియు డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస ఫణి, యోగా కోఆర్డినేటర్ వర ప్రసాద్, డీఎంహెచ్‌వో డా. జీవన రాణి, జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి, ఆయుష్ మెడికల్ ఆఫీసర్, డీఎస్‌డీఓ వెంకటేశ్వరరావు, పర్యాటక అధికారి పీఎన్‌వీ లక్ష్మీనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అన్నపూర్ణ, డీఐపీఆర్‌ఓ గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి అధికారులు వర్చువల్ విధానంలో సమావేశంలో పాల్గొన్నారు.

# మచిలీపట్నం ను సుందర నగరంగా తీర్చిదిద్దుదాం

### లోగిశెట్టి వెంకటస్వామి పిలుపు




**మచిలీపట్నం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రజల సహకారంతో మచిలీపట్నం ను సుందర నగరంగా తీర్చిదిద్దుదామని మాజీ కౌన్సిలర్, టిడిపి మచిలీపట్నం నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి అన్నారు.. గురువారం రామానాయుడు పేటలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నగరంలో నీ 50 డివిజన్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఆపరేషన్ క్లీన్ స్వీట్ కార్యక్రమం నిర్వహించాలన్నారు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు సామాజిక పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని వెంకటస్వామి కోరారు.మచిలీపట్నంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో విద్యావేత్తలు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు భాగస్వామ్యం అవుతున్నారన్నారు.వివిధ కాలనీలోని పెద్దలు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించాలన్నారు. రోడ్డుపై చెత్త వేయకుండా తడి చెత్త పొడి చెత్త డబ్బాల్లో వేరువేరుగా పురపాలక సంఘ కార్మికులకు చెత్త అందించాలన్నారు

## అప్పులు తీర్చాలని చోరీలు.. ఇద్దరు అరెస్టు



**ప్రొద్దుటూరు జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కడప జిల్లా ప్రొద్దుటూరులోని శ్రీనిధి ట్రేడర్స్ మిల్లులో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రూ.11.36 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను ఏఎస్పీ విభూకృష్ణ మీడియాకు వెల్లడించారు. గత నెల 29న రాత్రి మిల్లులో రూ.12.30 లక్షలు చోరీ చేశారు. నిందితులు ముందుగానే సీసీ కెమెరాల వైర్‌ను కత్తిరించి గది తాళం ధ్వసం చేసి నగదు ఎత్తుకెళ్లారు. ఆధారాలు దొరక్కుండా ఘటనా స్థలంలో కారప్పొడి చల్లి పరారయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు మిల్లులో పనిచేస్తున్న ఆపరేటర్ కిరణ్ కుమార్, హమాలీ ఉత్తయ్యపై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. తన వ్యక్తిగత అప్పులు తీర్చేందుకు దొంగతనం చేసినట్లు నిందితుడు కిరణ్ కుమార్ అంగీకరించాడు. కిరణ్‌కుమార్ చోరీ చేస్తుండగా ఉత్తయ్య అతనికి సహకరిస్తూ కాపలాగా ఉన్నాడు. దీంతో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. మిగిలిన డబ్బును రికవరీ చేస్తామన్నారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే యార్లగడ్డ సమీక్ష



**గన్నవరం, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గన్నవరం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం విజయవాడలోని తన కార్యాలయంలో వివిధ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, కొత్తగా చేపట్టాల్సిన పనులను శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా పనుల వేగం పెంచాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని సూచించారు.

## ముమ్మిడివరం జాతీయ రహదారిపై ప్రమాదం



**ముమ్మిడివరం జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గురువారం ముమ్మిడివరం 216 జాతీయ రహదారిపై అమలా పురం నుండి యానాం వెళ్తున్న ఇన్నోవా కారు బొండాయి కోడు తూము వద్ద అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయింది. హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది సభ్యులు ఏలూరు పెద్దింట్లమ్మ గుడిని దర్శించుకుని, అనంతరం యానాం వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారులోని వారంతా స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడగా, పోలీసులు వారిని చికిత్స నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

## - హాస్టల్ వార్డెన్స్‌కు కలెక్టర్ ఆదేశం



**చిత్తూరు, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా వసతి గృహ సంక్షేమాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదోతరగతి ఫలితాలు, వసతి గృహాల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమాధికారి ఎస్కె రబ్బానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక అధికారుల ద్వారా మరింత విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల నిర్వహణ, విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు పరిశుభ్రత, మౌలిక వసతులు, హాస్టల్ సంక్షేమ అధికారుల పనితీరు, స్టడీ అవర్స్ నిర్వహణ, యోగా, క్రమశిక్షణ, విద్యా సంబంధిత అంశాలు, మద్యం, మత్తు పదార్థాల వినియోగ నియంత్రణ వంటి ప్రమాణాల ఆధారంగా వసతి గృహాలను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా వర్గీకరించనున్నట్లు సూచించారు. ఈ వర్గీకరణ విధానాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరమైన 2026 – 27 కు సంబంధించి ఈ నెల నుంచే అమలులోకి తీసుకువచ్చి, ఆయా వసతి గృహాల పనితీరును నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే మూడు నెలల అనంతరం మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి, అప్పటికీ పనితీరులో ఆశించిన మేరకు మెరుగుదల కనిపించని, లేదా తనిఖీలలో తిరిగి లోపాలు గుర్తించబడిన వసతి గృహాల సంక్షేమ అధికారులపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు విద్యార్థుల విద్యా ఫలితాల మెరుగుదల, క్రమశిక్షణ, పరిశుభ్రత, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వసతి గృహాలను ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 49 సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తూ విద్యనభ్యసించిన విద్యార్థుల పదో తరగతి పబ్లిక్ పరీక్షలు – – 2026 ఫలితాల్లో సగటు ఉత్తీర్ణత కంటే తక్కువ ఫలితాలు సాధించిన 15 వసతి గృహాలకు సంబంధించిన హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## బైక్ రైడింగ్ వీలింగ్ చేస్తున్న ఆకతాయిలపై కేసు నమోదు - సీఐ మోహన్ రెడ్డి

**పలమనేరు ,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బైక్ రైడింగ్ వీలింగ్ చేస్తున్న ఆకతాయిలపై కేసు నమోదు చేసినట్లు పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఎలా... పలమనేరు పట్టణంలోని బైక్ రైడింగ్, వీలింగ్ చేస్తున్న ఆకతాయిలను పట్టుకొని రెండు మోటార్ సైకిల్ ను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు అర్బన్ ఎస్ఐ లోకేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గణేష్,మురళి పాల్గొన్నారు.

## దండు రోడ్డును పునరుద్ధరించాలి

### - రైతుల డిమాండ్

**రామసముద్రం,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పెద్దకురప్పల్లి పంచాయతీ మట్లవారిపల్లికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రామసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ చెరువులు, వంకలు, కాలువల ఆక్రమణలను సర్వే చేసి తొలగించాలని కోరారు. శిగరేశ్వరస్వామి ఆలయం నుంచి ఆర్. నడింపల్లి రోడ్డు వరకు ఉన్న దండు రోడ్డును సర్వే చేసి రైతుల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మట్లవారిపల్లి–-తలారి పెద్దిపల్లి మధ్య రోడ్డును సర్వే చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణారెడ్డి, హరినాథరెడ్డి, నాగప్ప,రెడ్డెప్ప, దేవన్న,చంద్రారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి రూరల్, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి నేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు ఊరందూరు బాలాజీ మర్యాదపూర్వకంగా గురువారెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి మరియు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఊరందూరు బాలాజీ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బీసీ యువత ఐక్యంగా ముందుకు వచ్చి సామాజిక, రాజకీయ రంగాల్లో తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. బీసీ నాయకుడు గురువారెడ్డి నాయకత్వంలో బీసీ కుటుంబాలకు అండగా నిలుస్తూ, యువతకు రాజకీయంగా అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని, పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అయ్యప్ప, మనోజ్, దిలీప్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వి.కోట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం భవన నిర్మాణానికి భూమిపూజ



**వి.కోట,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వి.కోట ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పోస్టుమార్టం సౌకర్యం త్వరలో అందుబాటులోకి రానుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు వి.కోటలో పోస్టుమార్టం సౌకర్యం లేకపోవడంతో ప్రమాదాలు, అనుమానాస్పద మరణాల కేసుల్లో మృతదేహాలను పలమనేరుకు తరలించాల్సి వచ్చేది. దీంతో బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టి పోస్టుమార్టం భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఎన్. అమర్నాథ్ రెడ్డి ఆశీస్సులు, నూతన కమిటీ సభ్యులు ఆర్.ధీరజ్, సుకన్య, పద్మనాభం కృషి ఫలితంగా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిందని నాయకులు పేర్కొన్నారు. భవన నిర్మాణం పూర్తయిన అనంతరం వి.కోట ప్రభుత్వ ఆసుపత్రిలోనే పోస్టుమార్టం సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్న, రంగనాథన్న, రాంబాబు, సుబ్బన్న, ఆసుపత్రి డైరెక్టర్ ధీరజ్, డాక్టర్ మురళి, సతీష్, ముకుంద, లక్ష్మణ్, జనార్దన్ రెడ్డి, మురళి, నరేష్, విజయ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ భవనం కీలక పాత్ర పోషిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన నిర్వాహకులకు శిక్షణ

**పలమనేరు ,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన నిర్వాహకులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం.పలమనేరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల (69)పరిధిలో పనిచేస్తున్నటువంటి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన నిర్వాహకులకు ( సి సి హెచ్ ) శిక్షణ కార్యక్రమం గవర్నమెంట్ హై స్కూల్ పలమనేరు నందు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను మండలంలోని ప్రతి పాఠశాలల మధ్యాహ్న బోజన నిర్వాకులందరూ మెనూ ప్రకారం నిర్వహించాలనివిద్యార్థుల పౌష్టికాహారం పట్ల చొరవ చూపాలనివిద్యార్థి యొక్క విద్యాభివృద్ధికి దోహదపడాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల చదివేవిద్యార్థి యొక్క మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో ఉండాలనిమెనూ క్రమం తప్పకుండా విద్యార్థులకు అందించాలనితెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోజనం అందించాలని.తలకు క్యాప్రన్,చేతికి క్లౌస్ లు తప్పని సరిగ్గా ఉండాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన గొప్ప వరం అని.విద్యార్థి ఆకలితో విద్యను కొనసాగించకూడదు అనేది ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం. ప్రతి వంట నిర్వాహకులు పరిశుభ్రతను కలిగి ఉండాలి. భోజన నాణ్యతతో రుచికరంగా ఉండాలి అని తెలిపారు. ప్రభుత్వం వారు నిర్దేశించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మెనూ ను క్రమం తప్పకుండా విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులలో పౌష్టికాహార లోపాన్ని తగ్గించాలని ప్రతి మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు చక్కగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహకులు మెనూ ప్రకారం నిర్వహిస్తూ నాణ్యతతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహకులకు వంటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ షమీర్ ,టీచర్స్ భాస్కర్,లక్ష్మీనారాయణ, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా

## ప్రజల భాగస్వామ్యంతో ఆపరేషన్ క్లీన్ స్వీప్



**చిత్తూరు, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజల భాగస్వామ్యంతోనే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఎంహెచ్వో డాక్టర్ లోకేష్ చెప్పారు. కమిషనర్ పి నరసింహప్రసాద్ మార్గనిర్దేశంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ రెండవ వారం కార్యక్రమాల్లో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో మురుగునీటి కాలువలను, అపరిశుభ్ర పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గురువారం వేలూరు రోడ్డులోని సావిత్రమ్మ కళాశాల వద్ద స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డు పక్కన ముళ్ళ కంపలను తొలగించారు. పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో స్థానిక పార్టీల నాయకులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, స్వర్ణ వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విధ్వంసకర పాలన వీడి సుపరిపాలనకు రెండేళ్లు

### - మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు



**రామకుప్పం , జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రంలో ప్రజలు విధ్వంసకర పాలనకు చరమ గీతం పాడి సుపరిపాలనకు పట్టం కట్టి రెండు సంవత్సరాలు గడిచిందని శాసనమండలి మాజీ సభ్యుడు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌని వారి శ్రీనివాసులు గురువారం ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలను పీడించి వేధించి విధ్వంసం సృష్టించి రాష్ట్ర పురోభివృద్ధిని తిరోగమనం దిశగా తీసుకెళ్లిన ఐదేళ్ల అరాచక ప్ర ఎస్సీ ప్రభుత్వాన్ని అంతమొందించి వేటికి రెండేళ్ల కాలమైందని, సంక్షేమం అభివృద్ధికి సంకెళ్లు వేసి... బీపీ, ఎస్పీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల జీవన విధానంపై ఇరగిలించిన గొడ్డలి పార్టీ ముఠాకు ప్రజలు ఘోరీ కట్టారని ఆయన పేర్కొన్నారు.గతంలో వైకాపా పాలనలోవెన్నుపోట్లు, గుండెపోట్లు, గొడ్డలి పోట్టు జగన్ రెడ్డి పేటెంట్లు మారాయిని ప్రజాధనాన్ని ఆరేళ్ల పాటు దోచుకున్న బందిపోటు దొంగలకు ఓటుతో బుద్ధి చెప్పి నేటికి రెండేళ్లు పూర్తయిందని ఆయనపేర్కొన్నారు.సంక్షేమం అభివృద్దే అజెండాగా పాలన సాగిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక చెప్పిన హామీలనే కాకుండా చెప్పని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమికి సాధ్యమైంది అన్నారు. ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగాసూపర్ సిక్స్ హామీలను చెప్పిన సమయానికి అమలు చేసి సూపర్ హిట్ చేశారని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగాఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి ఈ 24 నెలల్లోనే రూ.54 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలకు ఆర్థికంగా కొండంత అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.మహిళా శక్తీకరణే ధ్యేయంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. ప్రతి మహిగా నెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేలు ఆదా చేసుకునేలా ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## పెద్ద పంజాణిలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం

**పెద్దపంజాణి ,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పలమనేరు మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ గారి ఆదేశాలతో పెద్దపంజాణి మండల కేంద్రంలో "వెన్నుపోటుకు రెండేళ్లు"కార్యక్రమాన్ని మండల వైస్సార్సీపీ శ్రేణులు నిర్వహించారు . పెద్ద పని చేయండి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బాగారెడ్డి అధ్యక్షతన పెద్దపంజాణిలోని లోని వైయస్సార్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే రెండేళ్ల కాలంలో వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి క్రింద ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాలేదనీ,యువతకు నెలకు రూ.3,000నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని విస్మరించారన్నారు.అర్హులైన వారికి ఇప్పటివరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని,వాలంటీర్ వ్యవస్థ ను బలోపేతం చేస్తామని అధికారంలోకి వచ్చాక వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. ఉద్యోగుల డీఏలు పెంచుతామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా అమలు చేయలేదని,బాండ్ల రూపంలో ఇంటింటికీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, వాటిలో ఏ ఒక్క ముఖ్యమైన హామీని కూడా నెరవేర్చలేదని నాయకులు ఆరోపించారు.

## వెన్నుపోటుకు రెండేళ్ల రోడ్డుపై మానవహారం



**పలమనేరు, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు మాజీ శాసనసభ్యులు డా. ఎన్. వెంకటేగౌడ ఆధ్వర్యంలో బి"వెన్నుపోటుకు రెండేళ్లు"బి కార్యక్రమాన్ని పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు రూరల్ మండలానికి సంబంధించిన మండల కన్వీనర్ల సహకారంతో పలమనేరు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలోటీడీపీ--జనసేన--బీజేపీ కూటమి ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అయితే రెండేళ్ల కాలంలో వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలు:ఆడబిడ్డ నిధి: ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాలేదు.నిరుద్యోగ భృతి: యువతకు నెలకు రూ.3,000 ఇస్తామన్న హామీని విస్మరించారు.కొత్త పెన్షన్లు: అర్హులైన వారికి ఇప్పటివరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు.వాలంటీర్ వ్యవస్థ: బలోపేతం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వ్యవస్థను నిర్వీర్యం చేశారు.ఉద్యోగులకు డీఏలు: పెంచుతామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా అమలు చేయలేదు.బాండ్ల రూపంలో ఇంటింటికీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, వాటిలో ఏ ఒక్క ముఖ్యమైన హామీని కూడా నెరవేర్చలేదని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**రామకుప్పం, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం రామకుప్పం మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో రామకుప్పం పంచాయతీ పరిధిలోని రైతులకు నూతన పాస్ పుస్తకాలను వారు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన ఈ పట్టాదారు పాసు పుస్తకాలలో రైతులకు తమ సర్వహక్కులు కలిగి ఉంటారని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా తమ భూములను తాము స్వచ్ఛందంగా అనుభవించుకోవచ్చునని ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వ్యవసాయ రంగంలో చేపట్టిందని వీటన్నిటిని రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సీతాపతి, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప, సాగునీటి సంఘం అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ,మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను, కుప్పం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అవినాష్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆదిల్ భాష నేతలు తిమ్మసముద్రం మణి, చాంద్ బాషా, రమేష్ ,గ్రామ రెవిన్యూ అధికారి వినోద్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# వైద్య విజ్ఞానానికి వేదికగా 'అపోలో సర్జ్-2026'

## - రోబోటిక్ సర్జరీ, ట్రాన్స్‌ప్లాంట్లపై నిపుణుల అవగాహన



**చిత్తూరు,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శస్త్రచికిత్స రంగంలో వేగంగా వస్తున్న సాంకేతిక మార్పులు, రోబోటిక్ సర్జరీలు, అవయవ మార్పిడి, లాపరోస్కోపిక్ విధానాలపై వైద్యులకు అవగాహన లక్ష్యంతో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో నిర్వహించిన 'అపోలోసర్జ్–2026 – షార్పెనింగ్ సర్జికల్ మైండ్స్' నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సీఎంఈ) గురువారం ఘనంగా జరిగింది. జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు పాల్గొని వైద్య విద్యార్థులు, అధ్యాపకులు, వైద్యులకు తాజా వైద్య పరిజ్ఞానాన్ని అందించారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో ది అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, వైస్ ఛాన్సలర్ డిజిగ్నేట్ డాక్టర్ నితిన్ ఎం. నాగర్కర్, ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. ఆగస్టీన్, అసోసియేట్ డీన్ (అకడమిక్స్) డాక్టర్ రమ్య రామకృష్ణన్, ఏపీఎంసీ అబ్జర్వర్ డాక్టర్ ఐ.వి. రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ అపోలో నాలెడ్జ్ సిటీ ఆవిర్భావం, అభివృద్ధి, వైద్య విద్యా రంగంలో సాధించిన పురోగతిని వివరించారు. ఆధునిక వైద్య విద్య, పరిశోధనలు, ఆరోగ్య సేవల విస్తరణలో అపోలో నాలెడ్జ్ సిటీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. డాక్టర్ నితిన్ ఎం. నాగర్కర్ మాట్లాడుతూ వైద్య రంగంలో నిరంతర అభ్యాసం, పరిశోధనలు, నూతన సాంకేతికతల అనుసరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. వైద్యులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని, తద్వారా చికిత్స ఫలితాలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. సైంటిఫిక్ సెషన్లలో దేశంలోని ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. అపోలో హాస్పిటల్స్ చెన్నైకి చెందిన డాక్టర్ రాజ్ పలనియప్పన్ రోబోటిక్ సర్జరీ సూత్రాలను వివరించగా, అపోలో ఇంద్రప్రస్థ హాస్పిటల్స్, న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అజయ్ కుమార్ శర్మ మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సల్లో అనుసరించాల్సిన ఆధునిక విధానాలపై ప్రసంగించారు. అపోలో హాస్పిటల్ గ్రూప్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ మురళీధరన్ ఎం. అక్యూట్ ప్యాంక్రియాటైటిస్‌లో తాజా చికిత్సా విధానాలను వివరించగా, తిరుపతి స్విమ్స్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి ప్యాంక్రియాటైటిస్ నిర్ధారణలో ఇమేజింగ్ సాంకేతికతల పాత్రను వివరించారు. అపోలో హాస్పిటల్స్ చెన్నైకి చెందిన డాక్టర్ కుముద్ కుమార్ ధితాల్ గుండె మార్పిడి శస్త్రచికిత్సలలో తాజా పురోగతిని వివరించగా, డాక్టర్ మీరా రాఘవన్ రోబోటిక్ పెల్విక్ సర్జరీలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. డాక్టర్ కలయరసన్ క్లిష్టమైన హెపాటో–బిలియరీ, ప్యాంక్రియాటిక్ శస్త్రచికిత్సలపై విశ్లేషణాత్మక ఉపన్యాసం అందించారు. మధ్యాహ్నం జరిగిన ప్యానెల్ చర్చలో డాక్టర్ వై. ముత్తేశ్వరయ్య (స్విమ్స్), డాక్టర్ కొండారెడ్డి (ఎఐఎంఎస్ఆర్), డాక్టర్ వై. రామకృష్ణ (ఎఐఎంఎస్ఆర్) పాల్గొని అబ్స్ట్రక్టివ్ జాండిస్ చికిత్సలో ఎదురవుతున్న సవాళ్లు, పరిష్కారాలపై చర్చించారు. అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కేస్ ప్రెజెంటేషన్లు నిర్వహించగా, నిపుణులు విలువైన సూచనలు అందించారు. సాయంత్రం నిర్వహించిన లాపరోస్కోపిక్ ఎండోట్రైనర్ హ్యాండ్స్–ఆన్ స్కిల్ వర్క్‌షాప్ విశేష ఆకర్షణగా నిలిచింది. ఇందులో పాల్గొన్న యువ వైద్యులు ఆధునిక లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలపై ప్రత్యక్ష శిక్షణ పొందారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వై. రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎన్. ఉదయ్ కుమార్, రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నుంచి వచ్చిన వైద్యులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.



## అక్షయపాత్ర ఫౌండేషన్‌ను సందర్శించిన మిట్స్ వర్సిటీ విద్యార్థులు

**మదనపల్లె/ కురబలకోట,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పారిశ్రామిక సందర్శనలో భాగంగా మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఎం.బీ.ఏ. విద్యార్థులు బెంగళూరులోని అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు పారిశ్రామిక నిర్వహణ, సరఫరా, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన పొందడం జరిగిందన్నారు.అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా వేలాది మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భారీ ఎత్తున పోషకాహార భోజనాన్ని ఎలా తయారు చేయడం, నిర్ణీత సమయంలో ఎలా పంపిణీ చేస్తారో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు సేవా సంస్థల నిర్వహణ విధానం, సమాజ సేవలో సంస్థల పాత్ర, జట్టుకృషి ప్రాముఖ్యత, కార్యాచరణ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ పారిశ్రామిక పర్యటనలో డాక్టర్ శిరీష, డాక్టర్ ఎలియయ్య అధ్యాపకుల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ తనిఖీలు..ఎరువుల స్వాధీనం

**రామసముద్రం, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలం కుదురుచీమనపల్లెలో బాలాజీ ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 6.85 మెట్రిక్ టన్నుల ఎరువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2,65,750 ఉంటుందని అధికారులు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు జి. లక్ష్మణ్ కుమార్, రామయ్యతో పాటు మండల వ్యవసాయ అధికారి జాఫర్ పాల్గొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ఫిర్యాదుదారులకు మెరుగైన సేవలు అందించాలి: ఎస్పీ



**రామసముద్రం,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిలి గురువారం రామసముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరిహద్దు ప్రాంతమైన రామసముద్రంలో నేరాల పరిస్థితులు, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ సందర్శన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలతో మర్యాదగా, ఓపికగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను శ్రద్ధగా విని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తించి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని చెప్పారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని, చిన్నచిన్న పిటిషన్ల పరిష్కారం పేరుతో మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలోని వాహనాలను పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పెట్రో- భారాలు, కేంద్ర నిరంకుశ విధానాలపై 9న రాస్తారోకో

**- వామపక్ష పార్టీలు**



**మదనపల్లె, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుతూ కేంద్రం ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు మోపుతోందని, దీనికి వ్యతిరేకంగా జూన్ 9న జిల్లా వ్యాప్తంగా రాస్తారోకో నిర్వహించాలని వామపక్ష పార్టీలు ప్రజలకు పిలుపు నిచ్చాయి. అలాగే ప్రతిపక్ష నాయకులపై కేంద్ర విచారణా సంస్థలను ప్రయోగించి అప్రజాస్వామిక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్, టి.కృష్ణప్ప, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు యం.విశ్వనాథ్, సిపిఎం నాయకులు రామాంజులు, వెంకటాచలపతి, సిపిఐ నాయకులు మురళి లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను ఇప్పటికి నాలుగుసార్లు పెంచడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించినట్లు చెప్పారు.కేంద్రం తీరుకు వ్యతిరేకంగా జూన్ ఏడో తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం కరపత్రాల పంపిణీ, సమావేశాలు, సదస్సుల రూపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 9 న జరిగే రాస్తారోకో కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు.

## ములకలచెరువు తహసీల్దారుగా రెడ్డెన్న

**ములకలచెరువు ,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకలచెరువు మండల తాసిల్దారుగా రెడ్డన్న గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. లక్కిరెడ్డిపల్లి లో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న ఈయన ప్రమోషన్ పై ములకలచెరువు మండల్ తాసిల్దారుగా వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ ప్రదీప్ కుమార్ బదిలీపై సత్యసాయి జిల్లాకు వెళ్లారు. నూతన తాసిల్దార్ రెడ్డన్న మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మునిసిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి

**- టిడిపి 20వ యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకటరమణ రెడ్డి**



**మదనపల్లె,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** త్వరలో జరగబోయే మునిసిపల్ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని టిడిపి 20వ యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు.గురువారం టిడిపి 20వ యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత సమావేశం జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల ఆదేశాల మేరకు మదనపల్లె శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా సూచనలతో ప్రతినెలా నిర్వహించే పార్టీ సంస్థాగత సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో వార్డు అధ్యక్షులు,బూత్ ఇంచార్జిలు,బూత్ కో-కన్వీనర్లు,క్లస్టర్,కో-క్లస్టర్ ఇంచార్జిలు,నామినేటెడ్ పదవి దారులు,ప్రత్యేక ఆహ్వానితులు,ఐటీడీపీ,టీడీపీ బీసీ సాధికార సమితి నాయకులు పాల్గొని పార్టీ బలోపేతం,సభ్యత్వ నమోదు,ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం,భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా యర్రబల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో రానున్న స్థానిక మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ ఎన్నికలలో కూటమి పార్టీలు సత్తా చాటేవిధంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగాలన్నారు.ఇందులో భాగంగా ప్రతిపక్ష పార్టీల విమర్శలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.రెండేళ్ల కూటమి సంక్షేమ పాలనపై ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి పురుషోత్తం,కంచెర్ల మల్లికార్జున నాయుడు,చిన్న రెడ్డప్ప,రాగినేని రఘుపతి నాయుడు,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మంగళ ప్రభాకర్,ఇడగొట్టి రెడ్డిశేఖర్‌తో పాటు బూత్ కన్వీనర్లు,కో కన్వీనర్లు సుబ్బారెడ్డి,గువ్వల చంద్రశేఖర్ నాయుడు,రవి యాదవ్,అశోక్ యాదవ్,చందా భాస్కర్,శ్రీనివాసులు,శ్రీరాములు,పెద్ద రెడ్డప్ప,నాగార్జున,వహీద్ అజాం,రమణ యాదవ్,రామాంజలు నాయుడు,వార్డ్,బూత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ దిశగా రవాణా సేవలు

**- పరివాహన్ పోర్టల్ ద్వారా పన్ను చెల్లింపు**

**- డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్న డీటీఓ అశోక్ ప్రతాప్ రావు**

**మదనపల్లె, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వ పరివాహన్ పోర్టల్ ద్వారా రవాణా వాహనాలకు సంబంధించిన త్రైమాసిక, వార్షిక పన్నులను ఆన్‌లైన్‌లో సులభంగా చెల్లించే విధానంపై జిల్లా రవాణా శాఖ అవగాహన వీడియోను రూపొందించింది. ఈ వీడియోలో వాహన యజమానులు ఇతరులపై ఆధారపడకుండా మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా వాహన పన్ను ఎలా చెల్లించుకోవాలో వివరించినట్లు బుధవారం జిల్లా రవాణా శాఖ అధికారి అశోక్ ప్రతాప్ రావు తెలిపారు. డిజిటల్ సేవలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వాహనదారులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే పన్ను చెల్లింపులు, రసీదుల డౌన్‌లోడ్, ఇతర రవాణా సేవలను పొందవచ్చునన్నారు. పరివాహన్ పోర్టల్ ద్వారా పన్నులు చెల్లించడం వల్ల చెల్లింపు వివరాలు వెంటనే నమోదు కావడం, పారదర్శకత పెరగడం, పొరపాట్లకు తావు లేకపోవడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అవగాహన వీడియోను జిల్లా రవాణా శాఖ సామాజిక మాధ్యమ వేదికల ద్వారా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రవాణా వాహన యజమానులు పరివాహన్ పోర్టల్ ద్వారా స్వయంగా పన్నులు చెల్లించాలని డీటీఓ కోరారు.

## సి.ఎన్.ఆర్ కళాశాల ఉద్యోగ మేళాలో 20 మందికి ఉద్యోగాలు



**పీలేరు, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీలేరులోని సి.ఎన్.ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మ్యాజిక్ బస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆఫ్-క్యాంపస్ ఉద్యోగ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ ఉద్యోగ మేళాలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉద్యోగ మేళాలో పాల్గొన్న ప్రముఖ సంస్థలు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశాయి. ఇందులో విప్రో ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు 12 మంది, ఫ్లిప్ కార్ట్ సంస్థకు 4 మంది, 24రి 7.ఏఐ సంస్థకు 4 మంది చొప్పున మొత్తం 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మ్యాజిక్ బస్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సి. విజయ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. లావణ్య, అధ్యాపక బృందం అభినందించి, వారి భవిష్యత్ కెరీర్‌లో మరింత ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఉద్యోగ మేళాను విజయవంతం చేసిన మ్యాజిక్ బస్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట్ ప్రసాద్, ప్లేస్మెంట్ ఆఫీసర్ లీలాకృష్ణ, సీనియర్ ట్రైనర్ గురు, కళాశాల సిబ్బంది మరియు పాల్గొన్న విద్యార్థులకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## 'బాబు షూరిటీ' కాగితాలకే పరిమితం: నిసార్ అహ్మద్



**రామసముద్రం, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్‌సీపీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా గురువారం రామసముద్రం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్-6 హామీలతో ప్రజల మద్దతు పొందిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందన్నారు. ఆడబిడ్డల నిధి, నిరుద్యోగ భృతి, రైతు సంక్షేమం, మహిళలకు ఆర్థిక భరోసా వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. అనంతరం కూటమి మేనిఫెస్టోతో పాటు "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ" హామీ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోని ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. హామీల అమలు కోసం వైఎస్సార్‌సీపీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సీహెచ్ రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు కేశవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు ప్రభుత్వానికి రెండేళ్లు ముగిసింది

**- టంగుటూరి విశ్వనాథ్**

**ములకలచెరువు, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మోసపూరిత మాటలతో ప్రజలకు హామీ ఇచ్చి వాటిని అమలు చేయలేని వెన్నుపోటు కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు గడిచిందని వైకాపా పార్టీ జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు టంగుటూరి విశ్వనాథ్ తెలిపారు. గురువారం ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో వైకాపా పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వెన్నుపోటు ప్రభుత్వానికి రెండేళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందన్నారు. నిరుద్యోగ భృతి, ఇన్పుట్ సబ్సిడీ వంటివి చెల్లిస్తానని హామీలు ఇచ్చి ప్రజలను రైతులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎందుకు ఎంచుకున్నామని ప్రజలు ఇప్పటికే బాధపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు విసుగు చెందారన్నారు. ఈ వెన్నుపోటు ప్రభుత్వం కార్యక్రమంలో వైకాపా పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆముదాల మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు టంగుటూరు విశ్వనాథ్, జిల్లా బూత్ కమిటీ ఉపాధ్యక్షులు గోరా రవీంద్రారెడ్డి, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు రెడ్డెం కృష్ణారెడ్డి, ములకలచెరువు బూత్ కమిటీ అధ్యక్షుడు చాంద్బాషా, మాజీ సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి, రాంబాబు నాయుడు, చక్రపాణి నాయుడు, రవి శేఖర్ రెడ్డి మల్లికార్జునరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉదయ్ కుమార్, ఇంద్ర ట్రావెల్స్ ఈశ్వరయ్య, విష్ణు, కోనంగి శ్రీనివాసులు, నాగేంద్ర, ఉమామహేశ్వర్, ప్రతాప్ రెడ్డి, రహమ్మద్ బి, మౌలా తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లా

## ముస్లిం మైనారిటీల సంక్షేమ సారథి చంద్రబాబు

**నియోజవర్గంలో ముస్లిం మైనార్టీలకు అండగా నల్లారి : మండల మైనార్టీ అధ్యక్షులు మున్వర్**



**కలికిరి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** "ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సారథిలా నిలుస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు" అని తెలుగుదేశం పార్టీ కలికిరి మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్ మున్ వర్ కొనియాడారు.గురువారం కలికిరిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, "గతంలో ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారు. కానీ ముఖ్యమంత్రిచంద్రబాబు మైనారిటీలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేశారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు సబ్సిడీ కల్పించి పవిత్ర యాత్రకు చేయూతనిచ్చారు. మసీదుల్లో సేవ చేసే మౌజన్, ముతవల్లిలకు గౌరవ వేతనాలు అందించి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారని అన్నారు."ఇమామ్, మౌజన్‌లకు వేతనాలతో పాటు, దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, షాదీ ముబారక్ వంటి ఎన్నో పథకాలను గతంలో చంద్రబాబు గారే ప్రవేశపెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమానికి మరిన్ని పథకాలకు శ్రీకారం చుడుతున్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనలో ముస్లిం మైనారిటీలు ముందుండాలన్నదే టీడీపీ లక్ష్యమని ముల్ మున్ వర్ స్పష్టం చేశారు.పీలేరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఎప్పుడూ అండగా ఉంటారు. నియోజకవర్గ మైనార్టీల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు అందేలా చూసేందుకు ఆయన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా కిషోర్ కుమార్ రెడ్డి మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.మైనారిటీల అభివృద్ధికి చంద్రబాబు ఎప్పుడూ పెద్దపీట వేస్తారు. ఆయన హయాంలోనే మైనారిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. అందుకే ముస్లింలంతా టీడీపీకి, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు

## ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాభావనపై శిక్షణ కార్యక్రమం



**పీలేరు,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన ప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండు తరగతుల అక్షరాస్యత అభివృద్ధికై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు 4 నుండి 6వ తేది వరకు శిక్షణ కార్యక్రమాన్ని కోర్సు డైరెక్టర్ కలకడ మండల విద్యాశాఖ అధికారి మునీంద్ర నాయక్,ఇన్చార్జి అధికారి, వాయల్పాడు మండల విద్యాశాఖ అధికారి వెంకటరత్నం , శిక్షణ కేంద్ర పరిశీలకులు కళావతి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభిం చబడింది. ఈ కార్యక్రమానికి పీలేరు కలికిరి కేవీ పల్లి వాయల్పాడు కలకడ మండలాల నుంచి సుమారు 250 మంది ఉపాధ్యాయులు శిక్షణ తీసుకుంటున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండు చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా విజయకుమార్ ఈ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. పరిశీలకులు విజయకుమార్ మాట్లాడుతూ... ఒకటి రెండు తరగతులకు గణితము తెలుగు ఇంగ్లీషు పాఠ్యాంశాలలో సంసిద్ధతను పెంపొందించడం, ప్రాథమిక అక్షర జ్ఞానం సంఖ్యా జ్ఞానమును పెంపొందించడం కొత్తగా మారిన పాఠ్యపుస్తకాలలోని మార్పులపై అవగాహన పెంచడం గణిత ఆటలు ద్వారా బోధన చేయడం,భాష పై పట్టును సాధించడం మొదలగునవి విద్యార్థులకు అందించడం ద్వారా వారి విద్యా నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుందని శిక్షణ ద్వారా కొత్త తరహా విద్యాబోధన అందించడం వలన విద్యార్థులలో విషయపరిజ్ఞానం తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి, రిసోర్స్ పర్సన్ లు కే. మునికృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్, అఫ్రోజ్ ఆలి, జీవన కుమార్, అల్తాఫ్హుసేన్, రెడ్డి నాగయ్య, ఆంజనేయులు, శంకరప్ప, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మురాష, ఖాదరవల్లి మరియు సిఆర్పిలు, 5 మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**- 42 మందికి శస్త్రచికిత్సల ఎంపిక**

**వాల్మీకిపురం, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవిందో కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో గురువారం వాల్మీకిపురంలోని నారాయణ సేవ అన్నదాన భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని నారాయణ సేవ అన్నదాన ట్రస్టు కార్యదర్శి చింతల శివానందరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, కంటి సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా మానవత సంస్థ చైర్మన్ జామకాయల కృష్ణమూర్తి మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్య శిబిరాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్సలు అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. సేవా దృక్పథంతో ముందుకు వస్తున్న వైద్య సంస్థలు, సేవా సంస్థలను ప్రజలు ప్రోత్సహించాలని కోరారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి మొత్తం 161 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 42 మందిని కంటి శస్త్రచికిత్సల కోసం వైద్యులు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి తిరుపతిలోని అరవిందో కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో అరవిందో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ రుషిక, పీఆర్ఓ గౌరీశంకర్, బాలాజీ, ట్రస్టు సభ్యులు చింతల వివేకానందరెడ్డి, బిడ్డల కేశవరెడ్డి, రేగంటి కుమార్, నీళ్ళ భాస్కర్, కువైట్ శంకరాచారి, గాంధీపేట రఘు, ఉమ్మడి చిత్తూరు జిల్లా మానవత సంస్థ చైర్మన్ జామకాయల కృష్ణమూర్తి, ఎక్స్ మిలిటరీ సత్య తదితరులు పాల్గొన్నారు. శిబిరం విజయవంతం కావడంలో సహకరించిన వైద్య సిబ్బంది, సేవా కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలి

**- వైసీపీ డిమాండ్**



**కలికిరి,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్నా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లో వైఫల్యం చెందిందని, ఎన్నికల హామీలు నీటిపై రాతలు గా మిగిలాయని, మరో సారి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని వైసీపీ నేతలు విమర్శలు గుప్పించారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే నినాదంతో కలికిరి జాతీయ రహదారి పక్కన ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం వైసీపీ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి పేరుతో గృహిణులను వంచించారని పేర్కొన్నారు. విద్యా దీవెన, వసతి దీవన పేరుతో విద్యార్థులను చదువులకు దూరం చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ ని నెట్వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకుండా అనారోగ్యశ్రీగా మార్చారని ఘాటుగా విమర్శించారు. రెండేళ్ల కాలంలో ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వకుండా వృద్ధులను మోసం చేశారని అన్నారు. బీసీ, ఎస్సీ లకు 50 ఏళ్లకే పెన్షన్ అంటూ మోసం చేశారని తూర్పారబట్టారు. పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారం మోపారని అన్నారు. రైతు సంక్షేమం పేరుతో రైతులను దగా చేశారని, సమయానికి ఎరువుల ను అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే సూపర్ సిక్స్ హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైకాపా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా కలికిరి మండల అధ్యక్షులు చింతల రమేష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ హనీఫ్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. టీ. డి హరి, రత్న శేఖర్ రెడ్డి, మధు రెడ్డి, రాహుల్ చక్రవర్తి, శివాజీ, సమీవుల్లా, ద్వారకనాథరెడ్డి, శామ్యూల్, ఖాజా, షౌకత్ అలి, అఫ్రీద్, సుభహాన్, నరేష్, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా జీవించండి

**పీలేరు, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చిన్నపాటి మెలకువలు పాటిస్తే అంటూ వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని సిహెచ్ఓ రాజేశ్వరి అన్నారు.ప్రధానవైద్యాధికారుల సూచనలమేరకు వలస కులీలకు ,ఆరోగ్య పరీక్షలు,మరియు మందులు పంపిణీ చేసి ఆరోగ్య సూచనలిస్తూ.. కడప రోడ్డు గుడారాల్లో చెట్ల నీడలో నివాసం బహు జాగ్రత్తలు పాటించాలని , తీసుకునే సురక్షితనీరు, తాజాఆహారం మరియు చేతుల శుభ్రత పరిసరాల శుభ్రత విధిగా పాటించాలని, భిన్నమైన వాతావరణ మార్పుల దృశ్య కలిగే అధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు,అధిక వర్షాలు, కాలుష్యం , శబ్దాల మరియు చీకటిలో సంచరించే విష సర్పాల బారినుండి ముక్యంగా పిల్లలు వృద్దులు జాగ్రత్తలు పాటిస్తూ, బహిరంగ విసర్జన నివాసానికి కాస్త దూరంగా వెళ్తూ శాస్త్రీయ నిర్మూలన పాటిస్తే వ్యాధులు రావని, లేనిచో అతిసార, టైపాయిడ్, కామెర్లు, మొదలగు వ్యాధులొస్తాయని తెలిపి ,ఎ యన్ యం రేణుక మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏయన్ఎం రేణుక,ఆశా కార్యకర్తలు కూలీలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా





ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం

## బుక్ మై షోలో గంటకు 40వేల టికెట్స్ బుక్

తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది




## శివన్న పెద్దరికం చాలా ప్లస్ అయ్యింది



కన్నడ సీనియర్ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కొన్నేళ్ల క్రితం వరకు మన ప్రేక్షకులకు అంతగా సుపరిచితం కాదు. జైలర్ 2లో ఎప్పుడైతే నరసింహ క్యారెక్టర్ పేలిందో అప్పటి నుంచి ఇక్కడా ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అంతకు ముందే బాలకృష్ణ గౌతమీపుత్ర శాతకర్ణిలో అతిథి పాత్ర చేసిన సంగతి జనాలకు అంతగా రిజిస్టర్ కాలేదు. కారణం బుర్రకథ పాడే ఒక పాటలో నటించడం వల్ల. ఇప్పుడు పెద్దిలో శివన్న వేసిన గౌర్ నాయుడు పాత్రకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రీ ఇంటర్వెల్ కు కాసేపు ముందు ఎంట్రీ ఇచ్చే శివరాజ్ కుమార్ కు అభిమానులు ఊహించిన దానికన్నా ఎక్కువ స్పేస్ దొరికింది. దీన్ని దర్శకుడు బుచ్చిబాబు మలచిన తీరుకి కన్నడ మీడియా నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. రామ్ చరణ్ కు కఠినమైన పరీక్షలు పెట్టడం, తన కాళ్ళు పట్టుకున్నా సరే చలించకుండా మల్లయోధులను పెద్ది మీదకు పంపించడం లాంటి సీన్లలో ఆయన పెద్దరికం, నటన రెండూ హుందాగా కుదిరాయి. చిన్న కుస్తీ ఫైట్ కూడా చేశారు. క్యాస్టింగ్ విషయంలో బుచ్చిబాబు ఎత్తుగడని మెచ్చుకోవాలి. ఎందుకంటే శివరాజ్ కుమార్ ఉండటం కర్ణాటకలో చాలా ప్లస్ అవుతోంది. ఎలా అంటే మాములుగా తెలుగు సినిమాలకు ఎక్కువ ఆదరణ ఉండేది బెంగళూరు, బళ్లారి, రాయచూర్ లాంటి కొన్ని నగరాలు, పట్టణాల్లో మాత్రమే. కింది సెంటర్లలో మన సినిమాలు ఆడాలంటే శాండల్ వుడ్ ఆర్టిస్టులు ఉండాలి. ఇప్పుడీ గౌర్ నాయుడు పుణ్యమాని టాక్ వెళ్ళిపోయి జనాలు డబ్బింగ్ వెర్షన్ చూసేలా చేస్తున్నాయి. ఈ పాత్రను శివన్న ఎంతగా ప్రేమించాడనేది షూటింగ్ కు ముందే ఇచ్చిన ఇంటర్వ్యూలలో చూడొచ్చు. బెంగళూరు ప్రెస్ మీట్ లోనూ దాన్ని బయట పెట్టారు. చెన్నైకి వచ్చి మరీ తన మద్దతు ప్రకటించారు. షూట్ వల్ల విజయవాడకు రాలేకపోయారు కానీ లేదంటే అదీ మిస్ అయ్యేది కాదు. ఇటీవలే ఒక తమిళ సినిమాలో హీరో తండ్రి పాత్రలో నటించేందుకు ఎస్ చెప్పిన శివరాజ్ కుమార్ ఇకపై బాషా భేదాలు పెట్టుకోను అంటున్నారు. లేట్ ఏజ్ లో కూడా ప్లానింగ్ అంటే ఇలా ఉండాలి.

# మూకుమ్మడిగా జాన్విపై పడిపోతున్నారు

ఈ ఏడాది ఇండియా మొత్తంలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఒకటైన 'పెద్ది' థియేటర్లలోకి దిగేసింది. అఫీషియల్ రిలీజ్ ఈ రోజే అయినా.. నిన్న రాత్రి పెయిడ్ ప్రిమియర్స్‌తోనే పెద్ది సందడి మొదలైపోయింది. సినిమా టీం చెప్పినంత గొప్పగా లేని మాట వాస్తవం. కానీ ఇది మంచి సినిమా అనడంలో సందేహం లేదు. కొన్ని కంప్లైంట్లు ఉన్నప్పటికీ.. చాలా వరకు సినిమా ప్రేక్షకులను ఎంగేజ్ చేసింది. కేవలం రామ్ చరణ్ పాత్ర, పెర్ఫామెన్స్ కోసం ఈ సినిమా చూడొచ్చనడంలో మరో మాట లేదు. చరణ్ మాత్రం తన మీద పెట్టుకున్న అంచనాలకు ఏమాత్రం తగ్గని పెర్ఫామెన్సే ఇచ్చాడు. ఈ పాత్ర మీద దర్శకుడు బుచ్చిబాబు సానా పెట్టిన శ్రద్ధ ప్రశంసనీయం. ఐతే ఒక శిఖరంలా నిలబడ్డ పెద్ది పాత్రకు సరైన జోడీని పెట్టడంలో మాత్రం బుచ్చిబాబు ఫెయిలయ్యాడు. ఒక మంచి కథ రాసి, బలమైన ఎమోషన్లతో ప్రేక్షకులను కదిలించేలా సినిమా తీసిన బుచ్చిబాబు.. హీరోయిన్ విషయంలో మాత్రం మరీ స్టీరియో టైప్‌లో ఆలోచించాడన్నది ప్రేక్షకుల కంప్లైంట్. 'చికిరి చికిరి' పాట.. ట్రైలర్ చూసినపుడే చాలామంది జాన్వి అప్పీయరెన్స్ విషయంలో పెదవి విరిచారు. అసలు ఏ ఊరిలో అయినా అమ్మాయి, అది కూడా ఎమ్మెల్యే కూతురు ఇలా ఉంటుందా అన్న ప్రశ్నలు తలెత్తాయి. ప్రోమోలతోనే ఈ పాత్ర మీద సరైన అభిప్రాయం కలగకపోగా.. సినిమా చూశాక మరింత ఫీలింగ్ మరింత నెగెటివ్‌గా మారుతుంది. ఇటు విమర్శకులు, ఇటు సామాన్య ప్రేక్షకులు అందరూ మూకుమ్మడిగా ఈ పాత్ర తీరును తప్పుబడుతున్నారు. సినిమాలో మైనస్ అని ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నది జాన్వి విషయంలోనే. బుచ్చిబాబు ఆ పాత్రను ప్రెజెంట్ చేసిన తీరే బాగా లేకపోగా.. జాన్వి నటన కూడా పేలవంగా ఉండడంతో అందాల విందు చేయడం తప్ప ఆమెలో ఏం టాలెంట్ ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.





# బిజినెస్ న్యూస్



## మారుతీ సుజుకీ నుంచి తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు



చమురు దిగుమతులు తగ్గించి, ఇథనాల్ వినియోగాన్ని పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆటోమొబైల్ కంపెనీలు ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలను రూపొందిస్తున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5) పురస్కరించుకుని హీరో మోటోకార్ప్ రెండు ఫ్లెక్స్ ఫ్యూయల్ మోటార్ సైకిళ్లను బుధవారం లాంచ్ చేయగా.. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారు వ్యాగనార్ (ఝొస్త్రశీఅ=)ను పరిచయం చేసింది. కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హర్‌దీప్ సింగ్ పురి ఈ కారును గురువారం ఆవిష్కరించారు. భారతదేశ ఇంధనరంగంలో సరికొత్త అధ్యాయం మొదలైందని మారుతీ సుజుకీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హిసాషీ టకేయుచి ఈసందర్భంగా పేర్కొన్నారు. క్రూడాయిల్ దిగుమతులు తగ్గించుకోవడం, కర్బన ఉద్గారాలు తగ్గించుకోవడం భారత్ ముందున్న రెండు ప్రధాన లక్ష్యాలని వివరించారు. ఈ రెండూ ఫ్లెక్స్ ఫ్యూయల్‌తో సాకారం అవుతాయన్నారు. బయో ఫ్యూయల్, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు మళ్లేలా ఆటోమొబైల్ కంపెనీలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మార్గనిర్దేశం చేశారని చెప్పారు. ఫ్లెక్స్‌ఫ్యూయల్ టెక్నాలజీ వల్ల ఆటోమొబైల్‌కు మాత్రమే కాకుండా రైతులకు, ఇథనాల్ ఉత్పత్తిదారులకూ మేలు చేకూరుతుందన్నారు. ఇందులోభాగంగా మారుతీ సుజుకీ ఆ దిశగా కీలక ముందడుగు వేసిందన్నారు. ఇక ఈ కారు విషయానికొస్తే.. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ కారు సాధారణ పెట్రోల్‌తో పాటు 85 శాతం వరకు ఇథనాల్ బ్లెండ్ చేసిన జు85 ఫ్యూయల్‌తోనూ నడుస్తుంది. డిజైన్ పరంగా జు20 మోడల్‌ను పోలి ఉంది. ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. అయితే, రూ.8.50 లక్షల వరకు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు లాంచ్ చేసిన నేపథ్యంలో మారుతీ సుజుకీ కంపెనీ షేర్లు రాణించాయి. ఓ దశలో 1.5 శాతం లాభంతో షేరు విలువ రూ.13,250కి పెరిగాయి. మధ్యాహ్నం 12.50 గంటల సమయానికి దాదాపు ఒక శాతం లాభంతో రూ.13,152 వద్ద ట్రేడవుతోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. డాలరుతో రూపాయి మారకం విలువ 95.84గా ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,469 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ ఉదయం 73,935.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,346.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడింది. ఇంట్రాడేలో 73,807.30 – 74,544.24 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.84 పాయింట్ల లాభంతో 74,360.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 10.95 పాయింట్ల లాభంతో 23,416.55 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, ఎటర్నల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి.

## షావోమీ నుంచి మిడ్‌రేంజ్ స్మార్ట్‌ఫోన్.. 17T విశేషాలు ఇవే



చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ షావోమీ 17T స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. కెమెరా అంటే ఇష్టపడే వారి కోసం లైకా భాగస్వామ్యంతో ట్రిపుల్ కెమెరాను ఇచ్చారు. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్, 6500పొూష్ట బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్టుతో మిడ్‌రేంజ్ సెగ్మెంట్‌లో వచ్చిన స్మార్ట్‌ఫోన్ విశేషాలివీ..

Xiaomi 17T ప్రత్యేకతలు..

6.59 అంగుళాల 1.5ఖ అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. 120ఎఓ రిఫ్రెష్ రేటు, 3500 నిట్స్ పీక్‌బ్రైట్‌నెస్ ఉంది. మీడియాటెక్ డైమెన్సిటీ 8500 అల్ట్రా ప్రాసెసర్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్‌ఓఎస్ 3తో పనిచేస్తుంది. ఫోన్ వెనుక వైపు 50 ఎంపీ లైట్ ఫ్యూజియన్ 800 ప్రధాన కెమెరాం 50 ఎంపీ పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాం 12 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. బ్లూటూత్ 6.0, వైఫై 7 వంటి కనెక్టివిటీ సదుపాయాలు ఉన్నాయి. ఐపీ68 రేటింగ్ ఉంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్‌తో వస్తోంది. 6,500పొూష్ట సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 67ఔ ఫాస్ట్ ఛార్జింగ్ం 22.5ఔ రివర్స్ ఛార్జింగ్ సదుపాయం ఉంది.

ధర విషయానికొస్తే.. Xiaomi 17T రెండు వేరియంట్లలో లభిస్తుంది. 12GB + 256GB వేరియంట్ ధర రూ.59,999, 12GB+512GB వేరియంట్ ధర రూ.64,999గా కంపెనీ నిర్ణయించింది. జూన్ 10 నుంచి షావోమీ వెబ్‌సైట్, అమెజాన్, సంబంధిత రిటైల్ స్టోర్‌లలో ఈ స్మార్ట్‌ఫోన్లను విక్రయించనున్నారు. పరిచయ ఆఫర్ కింద హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఐసీఐసీఐ బ్యాంకు కార్డు హోల్డర్స్‌కు రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. లేదా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.5 వేల వరకు ఆఫర్ ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు హోల్డర్స్‌కు అదనంగా రూ.5 వేల వరకు క్యాష్‌బాక్‌ను కంపెనీ ఆఫర్ చేస్తోంది. 18 నెలల నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. ఏడాదిలోపు 60 శాతం వరకు బైబ్యాక్‌ను కూడా ఆఫర్ చేస్తోంది. నాలుగు నెలల స్పాటీఫై ప్రీమియం, మూడు నెలల యూట్యూబ్ ప్రీమియం, గూగుల్ ఏఐ ప్రో సదుపాయాలను ఉచితంగా అందిస్తోంది

## రూ.15.15 లక్షల కోట్ల ఆదాయమంటూ రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ అవకతవకలు.. సెబీ చర్యలు



బెంగళూరుకు చెందిన ప్రముఖ జ్యువెలరీ రిటైల్ సంస్థ రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్‌పై సెబీ చర్యలు చేపట్టింది. ఈ సంస్థ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కంపెనీ, దాని ప్రమోటర్ అయిన రాజేశ్ మెహతాను సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి తాత్కాలికంగా నిషేధించింది. దీంతో నేటి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో ఈ కంపెనీ షేర్లు పతనమయ్యాయి. దీని షేరు విలువ 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌ను తాకి రూ.103.92కు పడిపోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో నేటి ట్రేడింగ్‌లో ఎల్‌ఐసీ (ా×జ) షేర్లు కూడా కుంగిపోయాయి. ఒక దశలో షేరు విలువ 1శాతానికి పైగా పడిపోయింది. ఉదయం 11 గంటల సమయంలో నిఫ్టీలో ఎల్‌ఐసీ షేరు విలువ 0.77శాతం నష్టంతో రూ.399.80 వద్ద ట్రేడ్ అవుతోంది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీలో ఎల్‌ఐసీ కి 10.80శాతం వాటాలు ఉండటమే ఈ నష్టాలకు కారణం. రాజేశ్ ఎక్స్‌ఫోర్ట్స్ ఏకీకృత ఆదాయంలో 97-99శాతం దాని విదేశీ అనుబంధ సంస్థల నుంచే సమకూరుతోంది. ముఖ్యంగా స్విట్జర్లాండ్ కేంద్రంగా పనిచేసే సంస్థ నుంచి ఈ ఆదాయం వచ్చినట్లు కంపెనీ పేర్కొంది. అయితే, ఆ అనుబంధ సంస్థల ఆర్థిక లావాదేవీలను మాత్రం కంపెనీ బహిర్గతం చేయలేదు. దీంతో సెబీ తనిఖీలు చేపట్టగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్విట్జర్లాండ్ సంస్థ స్టాండ్‌ఎలోన్ ఆదాయం చాలా తక్కువగా ఉండగా.. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ మాత్రం దాన్ని పెంచి చూపించినట్లు సెబీ దర్యాప్తులో గుర్తించింది. అలా 2021-2025 ఆర్థిక సంవత్సరాల మధ్య దాదాపు రూ.15.15లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ తప్పుడు ప్రచారం చేసుకుందని సెబీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రెగ్యులేటరీ చర్యలు చేపట్టింది.

కంపెనీ స్పందన ఇదే..

సెబీ చర్యలపై రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ స్పందిస్తూ ప్రకటన విడుదల చేసింది. ఆర్థిక అవకతవకలంటూ వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చింది. తాము నివేదించిన ఆదాయ వివరాలన్నీ సరైనవేనని పేర్కొంది. కమ్యూనికేషన్ గ్యాప్, గందరగోళం వల్లే సెబీ ఈ ఆదేశాలు జారీ చేసి ఉంటుందని బీఎస్ఈ ఫైలింగ్‌లో వెల్లడించింది.

## నున్నలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

: లారీతో సహా ఇద్దరు నిందితుల అరెస్ట్



**విజయవాడ , జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పేదల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఒక పెద్ద ముఠా గుట్టును నున్న పోలీసులు రట్టు చేశారు. బుధవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో భారీ ఎత్తున తరలిస్తున్న పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మనోహర్, షేక్ షబ్బీర్ అనే ఇద్దరు వ్యక్తులు స్థానిక రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి కేవలం కిలో రూ. 15 చొప్పున ప్రభుత్వ బియ్యాన్ని సేకరిస్తున్నారు. అలా సేకరించిన బియ్యాన్ని పక్కదారి పట్టించి, ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఈ క్రమంలోనే నిందితులు బియ్యం రవాణా కోసం ప్రత్యేకంగా ఒక లారీని అద్దెకు తీసుకున్నారు. సుమారు 520 బస్తాల రేషన్ బియ్యాన్ని లోడ్ చేసి తరలిస్తుండగా, నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. లారీతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నున్న పోలీసులు వెల్లడించారు.

## సిమ్ బ్లాక్ పేరిట కేటుగాళ్ల ఘరానా మోసం

: కొండపల్లి వ్యక్తి ఖాతా నుంచి రూ. 2.5 లక్షలు మాయం!



**విజయవాడ , జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కొండపల్లి: సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త మోసాలకు తెరలేపుతున్నారు. తాజాగా కొండపల్లికి చెందిన నరేంద్ర అనే వ్యక్తి సిమ్ కార్డు దుర్వినియోగం ద్వారా భారీగా నష్టపోయాడు.బాధితుడి మొబైల్ నంబర్ అకస్మాత్తుగా బ్లాక్ అవ్వడంతో, అతను కొత్త సిమ్ కోసం మొబైల్ సర్వీస్ సెంటర్‌ను సంప్రదించాడు. అయితే, ఆధార్ కార్డు అప్‌డేట్ లేదనే నెపంతో సిమ్ ఇవ్వడానికి వారు నిరాకరించారు. ఆ తర్వాత నరేంద్ర తన ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయించుకుని, కొత్త సిమ్ కార్డ్‌ను తీసుకున్నాడు. అనంతరం తన బ్యాంక్ ఖాతాను పరిశీలించగా అతనికి మైండ్ బ్లాంక్ అయ్యింది.తను మొబైల్ నెట్‌వర్క్‌కు దూరంగా ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పలుమార్లు డిజిటల్ లావాదేవీలు జరిపి, ఖాతాలో ఉన్న రూ. 2.5 లక్షలను తస్కరించినట్లు గుర్తించాడు. దీనిపై బాధితుడు తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫోన్ సిగ్నల్స్ అకస్మాత్తుగా నిలిచిపోతే నిర్లక్ష్యం చేయకుండా, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన హెచ్చరిస్తోంది.

## లిఫ్ట్ పెడతానని అడ్వాన్స్ నొక్కిన కేటుగాడు

: భవానీపురంలో కేసు నమోదు



**విజయవాడ , జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** భవానీపురం: లిఫ్ట్ ఏర్పాటు చేస్తానని నమ్మించి, అడ్వాన్స్ డబ్బులు తీసుకొని మోసానికి పాల్పడిన ఓ వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... వరప్రసాద్ అనే బాధితుడి వద్ద సూరజ్ కిరణ్ అనే వ్యక్తి లిఫ్ట్ పనులు పూర్తి చేస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు.ఇందుకోసం ముందస్తుగా పెద్ద మొత్తంలో అడ్వాన్స్ డబ్బులు వసూలు చేశాడు. అయితే, డబ్బులు తీసుకున్న తర్వాత సూరజ్ కిరణ్ పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు. బాధితుడు పలుమార్లు అతడిని సంప్రదించినా ఎలాంటి స్పందన లేదు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన వరప్రసాద్ చివరకు పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నందిగామ పోగొట్టుకున్న పర్సు అప్పగింత...



**నందిగామజూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ట్రాఫిక్ పోలీసులు మానవత్వం, నిజాయితీని చాటుకున్నారు. బస్సులో ఒక మహిళ పోగొట్టుకున్న రూ. 6వేల నగదు, విలువైన పత్రాలు ఉన్న పర్సును కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు, రవితేజ, శివరామకృష్ణలు అప్రమత్తంగా వ్యవహరించి, ఆధార్ వివరాల ఆధారంగా బాధితురాలు విజయభారతిని గుర్తించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ నరేశ్ సమక్షంలో ఆమెకు పర్సును అందజేశారు. పోలీసుల సేవాభావాన్ని బాధితురాలు కొనియాడారు.

# మెగా డీఎస్సీలు వేసిన ఘనత చంద్రబాబుది.!

- కూటమి ప్రభుత్వంలోనే ఉద్యోగాల జాతర.! - కూటమి ప్రభుత్వం సమైక్యంగా ఉంది.!
- లేని పోనీ దుష్ప్రచారాలు చేస్తే సహించం.! - వైసిపి అధికారంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేశారా?
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీ.
- కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలనలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదని, చంద్రబాబు నాయుడు పరిపాలనలో కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తే దుష్ప్రచారం చేస్తారా? ఇది సమంజసమేనా? అని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణలు ప్రశ్నించారు. గురువారం స్థానిక ఆర్కే పేరడైజ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గురుమూర్తి మాట్లాడుతూ 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 18 వేల పోస్టులను భర్తీ చేశారన్నారు. ఆయన పరిపాలనలో మొత్తం 11 డిఎస్సీలలో 1,80,208 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. జగన్ పరిపాలనలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకపోగా ఇటీవల ఇచ్చిన డీఎస్సీ పోస్టులపై అర్థరహిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఇకనైనా నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు 6,100 మందికి నోటిఫికేషన్ మాత్రమే ఎన్నికల ముందు ఇవ్వడం జరిగిందని, పోస్టులు భర్తీ జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16,347 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. బాబాయిది గుండెపోటు అన్నారు. నారాసుర రక్త చరిత్ర అన్నారు. చంద్రబాబు మీద ఎన్నో అభాండాలు వేశారు. నిజా నిజాలు ప్రజలు తెలుసుకున్నారు కాబట్టి 151 సీట్లు పొందిన మీకు, 2024 ఎన్నికలలో 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి పట్టిపీడించారని గురుమూర్తి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తాము అంతా కలిసి మెలిసి ఉన్నామని, తమ మధ్య లేనిపోని వివాదాలు సృష్టించవద్దని కూటమి ఎప్పటికీ సమైక్యంగా ఉంటుందని గురుమూర్తి అన్నారు. దుష్ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు. కూటమి ప్రభుత్వంపై లేనిపోని నిందలు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. మీడియా పాత్ర చాలా కీలకమని, మీడియా మిత్రుల సహకారం మరువలేనిదని కొనియాడారు. మీడియా మూల స్తంభాలాంటిది అన్నారు. వాస్తవాలను వెలుగులోకి తెచ్చే మీడియా అంటే తనకు ఎంతో గౌరవం అన్నారు. కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ సర్ ఓటర్ల లిస్టు రివిజన్ జిల్లాలో అన్ని ప్రాంతాలలో జరుగుతోందని, బూత్ లెవెల్ ఏజెంట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఓటర్లు తమ ఓట్లను పరిశీలించుకోవాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో వేల కోట్లు అన్యాయంగా తొలగించారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు సమర్థంగా పనిచేసే అర్హత గల వారు తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడవలసిన బాధ్యత ఉందన్నారు. కూటమి ప్రభుత్వ సమర్థ పాలన చూసి, వైసీపీ ప్రభుత్వానికి కన్ను కుడుతోందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంపై లేనిపోని అబాండాలు వేయడం మానుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ ఎంతో పారదర్శకంగా నిర్వహించిందన్నారు. లేనిపోని విమర్శలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పరిపాలన పూర్తి చేస్తున్న సందర్భంగా ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిలు కృష్ణాజిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడానికి కృషి చేస్తున్నార న్నారు. కూటమి లో నేతలు, కార్యకర్తలు అంతా సమైక్యంగానే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాథ రావు( బుల్లయ్య)జనసేన నాయకులు గడ్డం రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,టిడిపి నాయకులు బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు.

## పడిపోయిన మహిళా న్యాయవాదులు స్లాబు గది...

ఆర్ అండ్ బి అధికారులు మీరు ఎక్కడ??



**మచిలీపట్నం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం జిల్లా కోర్టు పరిధిలోని మహిళా బార్ అసోసియేషన్ స్లాబ్ గురువారం ఉదయం ఒకసారిగా పడిపోయింది. ఆ సమయంలో మహిళా న్యాయవాదులు లేకపోవడం వల్ల ప్రాణహాని కలగలేదు. ఫర్నిచర్ ధ్వంసం అయింది. పురాతనమైన మచిలీపట్నం బార్ అసోసియేషన్ బిల్డింగు కోసం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చిన సమయంలో దురదృష్టవశాత్తు గురువారం పెద్ద ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం మహిళా న్యాయవాదులుకి కేటాయించిన బార్ అసోసియేషన్ రూమ్ స్లాబు ఒకసారిగా పడిపోయింది. వేసవి సెలవులు కావడం వల్ల ఆ సమయంలో మహిళా న్యాయవాదులు విశ్రాంతి హాల్లో లేకపోవడం వల్ల ప్రాణా హాని తప్పింది. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం అప్పటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బూరగడ్డ నిరంజన్ రావు హయాంలో బిల్డింగ్ నిర్మించిన తర్వాత బిల్డింగుకు ఏ విధమైన మరమ్మత్తులు చేయకుండా కాలయాపన చేయటం వల్ల ఈ ప్రమాదం కలిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం పర్యవేక్షణ చేసి రిపేరు చేయవలసిన ఆర్. అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఈ ప్రమాదం జరిగిందని బాలాజీ అన్నారు. ప్రమాదం జరిగిన టైంలో న్యాయవాదులు ఉన్నట్లయితే ప్రాణాలు పోయావని దానికి ఎవరు బాధ్యత వహిస్తారు అని బాలాజీ ప్రశ్నించారు. తక్షణమే బార్ అసోసియేషన్కు నిధులు కేటాయించి నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు ప్రధాన కార్యదర్శి సర్వాళ్ళ అంతి కుమారి ఉన్నతాధికారులను కోరారు

## సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మీ గణపతి హోమం....



**మచిలీపట్నం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం బ్రహ్మపురంలో వేంచేసి ఉన్న శ్రీ సాయి గణేష్ ఆలయంలో ఈరోజు ఉదయం సంకటహర చతుర్థి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. అనంతరం గూడూరు రామకృష్ణ శర్మ బ్రహ్మత్వంలో సిహెచ్ రవికుమార్, లీలావతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు పూజిత లక్ష్మి, మనోహర సాయి పీటలపై కూర్చుని లక్ష్మీ గణపతి హోమం నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై హోమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పల్నాడు జిల్లాలో ఎమ్మెల్యే vs మాజీ ఎమ్మెల్యే..




**పల్నాడు జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో బుధవారం వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబుకు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ల మధ్య నరసరావుపేట అభివృద్ధిపై సవాళ్లు, ప్రతి సవాళ్లు చోటు చేసుకున్నాయి. సవాళ్ళు ప్రతి సవాళ్ళతో నరసరావుపేట రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే చదలవాడ పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వైసిపి - టిడిపి పాలనలో నరసరావుపేట అభివృద్ధిపై చర్చకు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు కోటప్పకొండకు రావాలంటూ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి సవాల్ విసిరారు. వెను వెంటనే అరవింద్ బాబు సవాల్ ను స్వీకరిస్తున్నట్లు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారూ. నరసరావుపేటలో ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో లెక్కలతో సహా నిరూపిస్తా అని గోపిరెడ్డి చెప్పారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉత్కంఠ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యం..




**కురుపాం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా స్వచ్ఛ రథాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురంలో కొమరాడ మండలానికి చెందిన స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ప్రజలు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా స్వచ్ఛరథంలో వేసి, అవసరమైన వస్తువులు పొందాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటకరంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, నాయకులు వెంకటనాయుడు, సుదర్శన్‌రావు, పురుషోత్తం నాయుడు, శివ, కురుపాం ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి, స్వచ్ఛరథం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**కురుపాం జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) ::** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ (డీపీఎంవో) ఎం.ఎం. రవి కుమార్ రెడ్డి వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం కురుపాం మండలంలోని మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి, సిబ్బందితో కలిసి ప్రత్యేక రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రానున్న రోజుల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న మలేరియా, డెంగీ, చికున్ గన్యా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులతో పాటు సికిల్ సెల్ ఎనీమియాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 'నాటు మందుకి నమస్కారం', 'లార్వా వేట' వంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు చేసినప్పుడు గ్రామాల్లోని ప్రజలందరూ వారికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

## గుడివాడలో హైటెన్షన్..

చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు




**గుడివాడ జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్‌లో రాక్షస పాలన పోయి.. రామరాజ్యం వచ్చి చంద్రన్న సుపరిపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కూటమి నేతలు గుడివాడలో ర్యాలీ చేపట్టారు. అదే సమయంలో గుడివాడ పట్టణంలో వైకాపా ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రజలకు చేసిందేమీ లేదని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. దీంతో గుడివాడ పట్టణంలో కాసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. తెలుగుదేశం, వైకాపా నేతలు ఎదురుపడే సమయంలో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. వైకాపా నేతలను పాత కరెంట్ ఆఫీస్ రోడ్ మీదుగా.. కూటమి నేతలను మరో వైపు దారి మళ్లించారు. దీంతో ఎలాంటి గొడవలు లేకుండా ఇరు పార్టీల నేతలు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ కొనసాగించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి: డీఈవో



**నందిగామ జూన్04 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పాఠశాలల ప్రారంభానికి ముందే తరగతి గదులను ముస్తాబు చేయాలని డీఈవో ఎల్.చంద్రకళ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. నందిగామ డివిజన్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరో తరగతి నుంచి చదువులో వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పదో తరగతిలో ఎక్కువ మంది తెలుగు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారని, అన్ని సబ్జెక్టులపై విద్యార్థులు దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైయా గురునాథం, సమగ్ర శిక్ష ఏపీసీ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం



**తిరుమల, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** టీటీడీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రాణరక్షక వైద్యసేవలు అందిస్తున్న శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌కు తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. తమ మనవరాలు చి. కుప్పాల దర్శన పేరుతో అందించిన ఈ విరాళానికి సంబంధించిన డీడీని తిరుమలలోని అడిషనల్ ఈవో కార్యాలయంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరికి గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో చి. దర్శనను ఆశీర్వదించి, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించిన శ్రీ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు. టీటీడీ చేపడుతున్న వైద్య, మానవతా సేవలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం మరెందరికో ప్రాణదానంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం

**తిరుమల, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.20 లక్షలు గురువారం విరాళంగా అందింది. హైదరాబాద్‌కు చెందిన దాతలు సంజయ్ బాబు రూ.10 లక్షలు, హోమిపెట్స్ అధినేత హర్షవర్ధన్ బాబు రూ.10 లక్షలు చొప్పున విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం చెక్కులను తిరుమలలోని టిటిడి ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. శ్రీవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

# దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీ దక్షిణామూర్తికి విశేష పూజలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్వామివారి సన్నిధి వద్ద కలశాన్ని ఏర్పాటుచేసి సంకల్ప పూజలు నిర్వహించారు. గోక్షీరం తో పాటు విశేష పూజ ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. విశేష అలంకరణలు పూర్తయ్యాక ధూప దీప నివేదనలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ముక్కంటి సేవలో ఆస్ట్రేలియా దేశస్తులు

**శ్రీకాళహస్తి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం పరదేశీయులు సందడి చేశారు. సంప్రదాయ దుస్తులతో ఆస్ట్రేలియా దేశానికి చెందిన 25 మంది బృందంగా విచ్చేశారు. ముందుగా ఆలయంలో జరిగే రాహు కేతు సర్ప దోష నివారణ పూజలునిర్వహించుకున్నారు.అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అదేవిధంగా ఆలయంలోపల వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, శని భగవానుని,ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు ఇక్కడి ఆలయ శిల్పకళ సౌందర్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు పురాతన కాలంలో నిర్మించిన గోపురాలు ఆలయంలో స్తంభాలపై చెక్కిన శిల్పకళల లను చూసి ఆత్మానందాన్ని పొందారు వారి స్నేహితులు చెప్పడంతో ఇక్కడి ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చినట్లు వివరించారు.

# తిరుపతిలో ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు



**తిరుపతి సిటీ, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలుగు భాషకు, తెలుగు జాతికి, సంగీత సామ్రాజ్యానికి సంగత ఎస్పీ బాలసుబ్రమణ్యం చేసిన సేవలు హాజరమరం అని రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం లు పేర్కొన్నారు. గురువారం తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో గాన గంధర్వుడు దివంగత ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఉంచి పుష్పాంజలి ఘటించి నివాళులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా రుద్ర కోటి సదాశివం, గుండాల గోపీనాథ్ రెడ్డి లు మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం గంటశాల తర్వాత అనేక వేల పాటలు మృదుమధరంగా గానం చేసి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారనీ తెలిపారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారి పాటల ద్వారా, నిరంతరం జీవించే వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థల కళాకారులు శంభోల హరినాథ్, ఎల్ కృష్ణయ్య, లోక ప్రభాకర్ నాయుడు, కారణాటం మురళి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, డాక్టర్ కరుణానిధి, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అయిన మూడు రోజులకే డి.ఎస్.పి రసూల్ సాహెబ్ మృతి

**తిరుపతిసిటీ,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుపతి చిత్తూరు జిల్లాలో వీడియో పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ ప్రయాణించి డిఎస్పి సై వరకు పనిచేసిన రసూల్ సాహెబ్ బుధవారం రాత్రి హఠాన్మరణం చెందారు. రిటైర్డ్ అయిన మూడు రోజులకే డిఎస్పి రసూల్ సాహెబ్ మృతి మృతి చెందడం పట్ల పోలీసులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి జిల్లా పాకాల మండలం దామలచెరువులో బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో ఆయన మృతి చెందారు.గత నెల 30న డీఎస్పీగా చిత్తూరులో ఆయన రిటైర్డ్ అయ్యారు. తిరుపతి,చిత్తూరు జిల్లాలలో పనిచేసిన ఆయన రిటైర్డ్ అయిన మూడు రోజులకే మృత్యువాత పడడంతో దామల చెరువులో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# రూ. 200 దర్శన కౌంటర్ మూత

## దర్శనార్థం వచ్చే భక్తులకు కష్టాలు

**శ్రీకాళహస్తి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని తిరుమంజన గోపురం వద్ద ఏర్పాటైన శీఘ్ర దర్శనం కౌంటర్ ను మళ్లీ మూతేశారు. జనవరిలోని కేంద్రీయ అర్జిత సేవా కౌంటర్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటిల్లో ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానాల్లో టికెట్లు పంపిణీ చేస్తూ వచ్చారు. తిరుమంజన గోపురం నుంచి వచ్చే భక్తులు టికెట్ల కోసం ఈ ఏర్పాటు చేశారు. టికెట్లు కూడా భారీగానే అమ్ముడయ్యేవి. దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాలతో అన్ని ఆన్ లైన్ కౌంటర్లు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించడం, రెండవ గోపురం వద్ద కియోస్క్ యంత్రాలతో శీఘ్ర దర్శనం టికెట్లు తీసుకున్న భక్తులు మళ్లీ ఇక్కడి కౌంటర్ వద్ద ఎక్కువ సమయం క్యూ లైన్లో నిరీక్షించాల్సి రావడం భక్తులకు సంకటంగా మారింది. ప్రస్తుతం ఇక్కడి ప్రవేశ ద్వారం గుండా వచ్చే భక్తులు టికెట్ల కోసం మళ్లీ రెండో గోపురం వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పలేదు. ఇకనైనా భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రవేశ గోపురాల్లో కౌంటర్లకు బదులుగా కనీసం కియోస్కో యంత్రాలైన అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలి

## - ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం అమలు చేయాలి -భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్

**తిరుపతి,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ తెలిపారు గురువారం ఉదయం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమం అమలుపై ఉప కార్యదర్శి సంజయ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ లతో కలిసి భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మే14న 20 రాష్ట్రాల్లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిందని. ఈ కార్యక్రమం మొత్తం ఏడు దశల్లో నిర్వహించబడుతువన్నారు. మొదటి దశలో శిక్షణ కార్యక్రమాలు, ఫారాల ముద్రణ వంటి సన్నాహక చర్యలు చేపట్టి జూన్ 14 నాటికి పూర్తి చేయనున్నారని, రెండో దశలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరిస్తారన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని బదిలీ చేయరాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. మూడో దశలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపట్టి ఒక పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తారన్నారు.నాలుగో దశలో జూలై 21న




ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ముద్రిత, సాఫ్ట్ కాపీలను అందజేస్తారని ఐదవ దశలో జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరిసారన్నారు. ఆరవదశలో వచ్చిన అభ్యర్థనలు, అభ్యంతరాలను విచారించి నిర్ణయాలు తీసుకోవడం. ఏడవ దశలో అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఉప కార్యదర్శి సంజయ్ కుమార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన 7 దశల అంశాలపై పి పి టి ద్వారా వివరించారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల వివరాలు మాత్రమే జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీలు లేదా ఇతర వర్గాలు సమర్పించే సమాచారం విషయంలో స్వతంత్రంగా పరిశీలన చేపట్టి, అవసరమైతే సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పారదర్శకమైన, తప్పులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. జూలై 14 నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల గణన, ధృవీకరణ ప్రక్రియలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల జాయింట్ కలెక్టర్లు ఆర్. గోవిందరావు, ఆదర్శ్ రాజేంద్రన్, శివ్ నారాయణ్ శర్మ, తిరుపతి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల రెవెన్యు అధికారులు, జి.నరసింహులు, విజయ్ కుమార్, ఎన్నికల నమోదు అధికారులు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో డ్రై నీడ్లింగ్, సాఫ్ట్ టిష్యూ మొబిలైజేషన్" వర్క్‌షాప్




**తిరుపతి,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో ఫిజియోథెరపి కళాశాల ఆధ్వర్యంలో "డ్రై నీడ్లింగ్ మరియు సాఫ్ట్ టిష్యూ మొబిలైజేషన్" అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. స్విమ్స్ సంచాలకులు/ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్, ముంబైకి నగరానికి చెందిన ఇండియన్ పీడీ క్రికెట్ జట్టు స్పోర్ట్స్ ఫిజియోథెరపిస్ట్, ప్రొఫెసర్ డాక్టర్ మయాంక్ పుష్కర్, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డా. మాధవి, డా॥ శాంతి సంయుక్తంగా జ్యోతి వెలిగించి వర్క్‌షాపును ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ ప్రముఖ స్పోర్ట్స్ ఫిజియోథెరపిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ మయాంక్ పుష్కర్ ద్వారా నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు అత్యాధునిక క్లినికల్ నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి నాణ్యమైన అకాడమిక్ మరియు ప్రాక్టికల్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి ఫిజియోథెరపీ విద్యను మరింత బలోపేతం చేయడానికి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్య వక్త డాక్టర్ మయాంక్ పుష్కర్ మాట్లాడుతూ క్రీడా గాయాల నిర్వహణ, కండరాల నొప్పుల నివారణ, కదలికల మెరుగుదల మరియు ఆధునిక ఫిజియోథెరపీ చికిత్సా విధానాలపై సైద్ధాంతిక మరియు ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలియజేశారు. డ్రై నీడ్లింగ్ మరియు సాఫ్ట్ టిష్యూ మొబిలైజేషన్ వంటి ఆధునిక చికిత్సా పద్ధతులపై విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫిజియోథెరపీ నిపుణులకు అవగాహన పెంపొందించడం ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యంగా ఆయన పేర్కొన్నారు. డా.మాధవి మాట్లాడుదూ ఫిజియోథెరపీ రంగంలో ఆధునిక చికిత్సా పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవడం విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. డ్రై నీడ్లింగ్ మరియు సాఫ్ట్ టిష్యూ మొబిలైజేషన్ వంటి ఆధునిక సాంకేతికతలు కండరాల నొప్పులు, క్రీడా గాయాల చికిత్సలో సమర్థవంతంగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ ముఖ్య వక్త డాక్టర్ మయాంక్ పుష్కర్‌ని శాలువతో సన్మానించి, మెమోంటోను బహుకరించారు.పొగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ శాంతి వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి కళాశాల అధ్యాపకులు డా॥ విశ్వనాథ్, డా॥ శ్రీకుమారి, , డా॥ గోవర్ధన్, డా॥కవిత, డా॥ సురేష్ కుమార్, డా. జి. కామేశ్వరి, డా. ఎస్. రాఘవకృష్ణ పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు

## - దొంగ హామీల పాలనకు నిరసన

**తిరుపతి, జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, తిరుపతి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం నిర్వహించబడింది.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, దొంగ హామీలు మరియు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వ పాలనకు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, తిరుపతి సౌత్ క్లస్టర్ అధ్యక్షులు కుమార్ గారు, మరియు సంబంధిత 13 డివిజన్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎం.ఆర్.పల్లి సర్కిల్‌లోని దండి మార్చ్ విగ్రహం వద్ద చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

# 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ను విజయవంతం చేయండి

## -హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్




**తిరుపతి,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలో పరిశుభ్రతే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని అక్కారంపల్లి మార్గంలోని ఓపెన్ డ్రైనేజి కాలువల్లో పేరుకు పోయిన చెత్త, మట్టిని జెసిబిల సాయంతో తొలగించారు. శుభ్రం చేశారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది విస్తృత స్థాయిలో శుభ్రత పనులు చేపట్టారు. అక్కారంపల్లి రోడ్డు వెంబడి ఉన్న కచ్చా కాలువలో పేరుకు పోయిన చెత్త, మట్టిని తొలగించామని తెలిపారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో రోడ్ల పైన చెత్త తొలగింపు, డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడిక మరియు వ్యర్థాలను తొలగించే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రపరచి మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. కాలువల్లో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎం.ఆర్.పల్లి లో స్విమ్స్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



**తిరుపతి,జూన్ 4 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం తిరుపతి ఎం.ఆర్. పల్లి అర్బన్ పిహెచ్‌సీలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై డాక్టర్లు చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఎంఆర్ పల్లి పిహెచ్‌సి పరిధిలో నిర్వహించిన పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు.స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ ప్రొఫెసర్ ( పింక్ బస్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) డాక్టర్ అంజు డి అదె మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శివసంతోష్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధు, ఎం.ఆర్.పల్లి అర్బన్ పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశు లు, పింక్ బస్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎం రేఖ, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్ దారి పోయినది**

ఎ. నవీన్ కుమార్ తండ్రి లేట్. ఎ. చిరంజీవులు చిరునా మా డోర్ నెం. 22-6-160, సుబ్బారెడ్డి నగర్, జీవకోన, తిరుపతి అర్బన్, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్, నేను తిరుపతి నుండి శ్రీకాళహస్తి వెళ్తుండగా బస్సులో బ్యాగ్ మిస్సయింది. అందులో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్, తిరుపతి రూరల్ ఓరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 3138/2005 తేది. 26.2.2026లో దారి పోయింది. దొరికిన వారు పై చిరునామాకు తెలియజేయగలరు.

**సెల్: 7731039629**

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No. 19-9-3A/1, Jayanagar, Ramanuja Circle, Tirupati - 517501 and Printed at SKYLINE Press, D.No. 19-9-3A/1, Jaya Nagar, Tirupati- 517501, Associate Editor: K. Neeraja, Ph:0877-2239899, email : netimanadesamdailytpt@gmail.com; Postal Reg. No TRP/139/2025-2027